# మన్నెంలో...

సంపుటి 19 సంఖ్య 3 **జూలై-సెప్టెంబరు - 2015**













ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

## సంపాదకీయం

పేదలు, దళితులు, ఆదివాసీలు ఇతర సామాజిక వర్గాల సంక్షేమాన్ని ఉద్దేశించిన సంక్షేమ చట్టాలు, రక్షణ చట్టాలు అనేకం వున్నాయి. అందుకు ఏ కొరత లేదు. ఎక్కువ దూరం పోనక్కరలేదు. మన చుట్టు ప్రక్కల అనేక దేశాలలోని పేదలు అసూయపడేన్ని చట్టాలు మనకు వున్నాయి. ఉదాహరణకు గ్రామీణ పేదలకు 100 రోజుల ఉపాధికి హామి ఇస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్నే చూడండి. ఎక్కడైనా ఇటువంటి ప్రగతిశీల చట్టం వున్నట్లుగా మీరు విన్నారా? కానీ అసలు సమస్య ఏమిటి అంటే ఒక చట్టాన్ని పార్లమెంటు, శాసనసభలు ఆమోదించిన తరువాత అవి వాటంతట అవే అమలు కావాలి, కానీ అలా జరగటం లేదు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో కొత్త ప్రభుత్వాలు రాగానే అది వరటి ప్రభుత్వాల హయంలో చేసిన చట్టాలేవీ అవి ఎంత మంచివైనా అమలుకావు. దాంతో చట్టం వున్నా ఫలితం సున్నా.

అటవీ హక్కుల చట్టం, పంచాయితీ రాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం రెండూ గత ప్రభుత్వాల హయంలోనే వచ్చాయి. కానీ వాటిని అమలు పర్చడంలో ప్రభుత్వాలకు ఎలాంటి ఆసక్తి లేదు. చట్టాలు చెయ్యగానే తమ బాధ్యత ముగిసినట్లుగా చట్ట సభలు భావిస్తున్నాయి. వాటి అమలు తీరుపై అక్కడ లోతైన చర్చ జరగటం లేదు. గత రెండు, మూడు నెలల కాలంలో అటవీ హక్కుల చట్టానికి సంబంధించి రాష్ట్రాలలో మళ్లీ ఒక కదలిక వస్తుంది. అందుకు కారణం కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం అమలు తీరుపై రాష్ట్రాలతో సమీక్ష చేయడం మొదలు పెట్టింది. దాంతో గిరిజన సంక్షేమ శాఖ అధికారులలో కొంత చలనం వచ్చింది. ఇది ఒక రకంగా సంతోషకరమైన పరిణామం. రాష్ట్రస్థాయి చట్టం అమలుతీరుపై సమీక్ష ఆగిపోయి చాలా కాలం అయ్యింది. ఇనుము వేడిగా వున్నప్పుడే వంచాలని అంటారు. ఇదే సమయంలో ఆదివాసీ సమాజం కూడా జాగృతం కావాలి.

అక్టోబరు 2న గాంధీ జయంతి నిర్వహించుకున్నాం. దక్షిణ ఆఫ్రికా నుండి ఆయన దేశానికి 1915లో వచ్చారు. అంటే ఇప్పటికి 100 సం॥లు గడిచింది. ఆయన పేరు పెట్టిన ఉపాధి హామి పథకాన్ని ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు పరిస్తే ప్రతి ఆదివాసీ కుటుంబానికి 18,900 రూ॥లు (100 రోజులుX189 రూ॥లు) వేతనం లభిస్తుంది. కుటుంబ ప్రాథమిక అవసరాలకు సరిపడా ఆదాయం ఈ ఒక్క పథకం ద్వారానే వారికి సమకూరుతుంది. కానీ రిజిష్టరైన జాబ్ కార్డులలో సగం జాబ్ కార్డులకు పని లభించడంలేదు. నూటికి పది కుటుంబాలు కూడా 100 రోజుల పనిని పూర్తిగా పొందటం లేదు. భూమిపై హక్కును ఇచ్చే అటవీ హక్కుల చట్టం, ఉపాధికి హామి ఇచ్చే ఉపాధి హామి చట్టం ఈ రెండూ కూడా ఆదివాసీలకు చాలా ముఖ్యమైనవి. వీటి అమలును కేవలం ప్రభుత్వాలపైనే వదిలేయకుండా ఆదివాసీ ప్రజలు, యువజనులు, ఆదివాసీ ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు కూడా బాధ్యత వహించి, కలసికట్టుగా సాధించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

### ఇందులో....


అటవీ హక్కుల చట్టంపై కదలిక ........ 1
అమలుకాని ఆదివాసీ ఎజెండా ........ 4
గిరిజన ముఖ్య చట్టాలపై అవగాహనా కార్యక్రమం ........ 9
దున్నేవాడికే భూమి ........ 10
'పెసా' పై శిక్షణా నివేదిక ........ 17
ఆదివాసీలు - రాజ్యాంగం - చట్టాలు ........ 21
జాతీయ ఉపాధి హామీ పథకంపై సదస్సు ........ 26
ఆదివాసీ ప్రాంతాల్లో పుట్టగొడుగుల సాగు ........ 30
వార్తలు - విశేషాలు ........ 32



'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.



**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్
ఎల్. మల్లిక్
పి. రఘు
పి. త్రినాధరావు
బి. శ్రీనివాసరావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు
ఇ. మహాలక్ష్మి
బి. సూర్యం
బి. చక్రధర్
ఎ. సూర్యనారాయణ
ఎ. కృష్ణారావు
పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి

**ప్రచురణకర్త**

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం - 530 045
సెల్ : 8885548071
8885535332
e-mail : parichay@laya.org.in
Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29-42-18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం - 530 020
ఫోన్ : (0891) 2565270




## అటవీ హక్కుల చట్టంపై కదలిక

అటవీ హక్కుల చట్టం (ROFR) అమలు తీరుపై కేంద్రప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు కారణం "ప్రగతి" పేరుతో అటవీ హక్కుల చట్టం అమలుతీరును ప్రధాన మంత్రి సమీక్షించడం. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి ప్రాజెక్టులకు అటవీ భూములను ఒప్పగించడంలో ఎదురౌతున్న సమస్యను అధిగమించడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. 2013 భూ సేకరణ చట్టానికి సవరణ తెస్తూ, ఒక ఆర్డినెన్సును తెచ్చింది. అలాగే పర్యావరణ చట్టాలను సడలించే ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి. అటవీ భూములను పారిశ్రామిక అవసరాలకు ఒప్పగించాలంటే, ముందుగా ఆ భూములను సాగు చేస్తున్న ఆదివాసీల హక్కులను చర్చించవలసి వుందని, వాటిని గుర్తించకుండా ముందుకు వెళ్తే న్యాయపరమైన అడ్డంకులు ఎదురౌతాయని ప్రభుత్వం గుర్తించింది. కారణం ఏదైతేనేం, ప్రధాన మంత్రి స్థాయిలో సమీక్ష జరిగేసరికి, కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ వారు గాఢ నిద్రలోంచి మేల్కొని, 5వ షెడ్యూల్ (ఆదివాసీ) ప్రాంతాలను కలిగివున్న రాష్ట్రాలలో ఒక సమీక్షా సమావేశం నిర్వహించడమైంది.

తేది. 14-08-2015న కేంద్ర గిరిజన సంక్షేమశాఖ వారు ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, గుజరాతు, మధ్యప్రదేశ్, ఒడిస్సా, రాజస్థాన్ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులతో ఒక వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. తెలంగాణా రాష్ట్రంలో కూడా ఆదివాసీలు వున్నప్పటికీ, వారి నెందుకో పిలవలేదు. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలైనట్లు కేంద్ర గిరిజన సంక్షేమశాఖ వారికి తెలిసినట్లు లేదు. ఈ సమావేశపు మినిట్స్ ఇప్పుడు మనకు అందుబాటులో వున్నాయి. ఈ సమావేశంలో అటవీ హక్కుల చట్టం అమలులో తమకు ఎదురౌతున్న సమస్యలను ఆయా రాష్ట్రాల కార్యదర్శులు ఏకరువు పెట్టారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుండి నమోదైన అంశాలతో పాటు మరికొన్ని అంశాలను గూర్చి మనం ఈ వ్యాసంలో తెలుసుకుందాం (మినిట్స్ ఆంగ్ల ప్రతి కావలసినవారు మన్నెంలో పత్రిక సంపాదకులను సంప్రదించగలరు.)

హక్కుల నిర్ధారణకు ఆదివాసీలు పెట్టుకున్న క్లయిములలో ఎక్కువ శాతం తిరస్కరణకు గురౌతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఇందుకోసం రాష్ట్రస్థాయి పర్యవేక్షణా కమిటీ

**అటవీ భూములను పారిశ్రామిక అవసరాలకు ఒప్పగించాలంటే, ముందుగా ఆ భూములను సాగు చేస్తున్న ఆదివాసీల హక్కులను చర్చించవలసి వుందని, వాటిని గుర్తించకుండ ముందుకు వెళ్తే న్యాయపరమైన అడ్డంకులు ఎదురౌతాయని ప్రభుత్వం గుర్తించింది. కారణం ఏదైతేనేం, ప్రధాన మంత్రి స్థాయిలో సమీక్ష జరిగేసరికి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ వారు గాఢ నిద్రలోంచి మేల్కొని 5వ షెడ్యూల్ (ఆదివాసీ) ప్రాంతాలను కలిగి వున్న రాష్ట్రాలలో ఒక సమీక్ష సమావేశం నిర్వహించడమైంది.**

**ఆరు నెలలు సాముచేసి, మూలనున్న ముసలమ్మను పొడిచినట్లు**

(SLMC)తో సమీక్షించి, ఇప్పటి వరకు తిరస్కరణకు గురైన క్లయిములను తిరిగి పరిశీలించాలని ఆదేశాలను ఇచ్చినట్లుగా మన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి చెప్పుకున్నారు.

విశాఖపట్నం జిల్లాలో ఎదురైన సమస్యను వివరిస్తూ, అటవీ హక్కుల కమిటి, గ్రామ సభలు నిర్ధారించిన సాగు విస్తీర్ణాలను, అటవీశాఖ అధికారులు ఎలాంటి సంయుక్త క్షేత్ర పరిశీలన జరుపకుండానే తామే ఏకపక్షంగా మార్చేస్తున్నారని, ఆ కారణంగానే లబ్ధిదారులు సబ్-డివిజినల్ కమిటీ ముందు ఆందోళనకు దిగుతున్నారని కార్యదర్శి చెప్పుకున్నారు. నిజానికి ఇది విశాఖపట్నం జిల్లా సమస్య మాత్రమే కాదు, అనేక జిల్లాలలో ఆదివాసీలంతా ఎదుర్కొంటున్న సమస్య. ఈమధ్య జి. మాడుగుల మండలంలో పంపిణీ చేసిన పట్టాలలో 30 సెంట్లు, 10 సెంట్లు విస్తీర్ణం కూడా వుంది. ఇంత తక్కువ విస్తీర్ణంలో అటవీ భూములు సాగు చేయడం అసలు సాధ్యమేనా? ఈపాటి కనీస తెలివి కూడా మన అధికారులకు లేదా?

ఏదైనా ఒక గ్రామంలో జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ (JFM) ప్రోగ్రాం క్రింద "వన సంరక్షణ సమితి" (VSS) ఏర్పడి వుంటే, ఆ పేరుతో క్లయిములను తిరస్కరిస్తున్నారు. మరికొన్ని చోట్లయితే "సాముదాయక అటవీ హక్కులు" (CFR) పేరుతో వన సంరక్షణ సమితి పేరున ఒక ఉమ్మడి పట్టా ఇచ్చేసి అధికారులు చేతులు దులుపు కుంటున్నారు.

ఏదైనా ఒక గ్రామంలో జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ (JFM) ప్రోగ్రాం క్రింద "వన సంరక్షణ సమితి" (VSS) ఏర్పడి వుంటే, ఆ పేరుతో క్లయిములను తిరస్కరిస్తున్నారు. మరికొన్ని చోట్లయితే "సాముదాయక అటవీ హక్కులు" (CFR) పేరుతో వన సంరక్షణ సమితి పేరున ఒక ఉమ్మడి పట్టా ఇచ్చేసి అధికారులు చేతులు దులుపు కుంటున్నారు.

రెండు అంత కంటే ఎక్కువ శాఖల మధ్య సమస్యలు వున్న సందర్భంలో, రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి, వాటిని పరిష్కరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కార్యదర్శి చెప్పారు. అటవీ హక్కుల చట్టం అమలు ప్రక్రియను పూర్తి చేయడానికి జిల్లాస్థాయిలో కాల ప్రణాళికతో కూడిన కార్యాచరణను రూపొందిస్తున్నామని కూడా ప్రభుత్వం చెప్పుకుంది.

**లక్ష్యా నిర్దేశం :**

వివిధ రాష్ట్ర కార్యదర్శుల నుండి వచ్చిన సమాచారాన్ని దృష్టిలో వుంచుకొని, ఈ క్రింది అంశాలను సమావేశపు ఉమ్మడి లక్ష్యాలుగా గుర్తించారు. అవేమిటో చూద్దాం.

★ ప్రతి రాష్ట్రం అటవీ హక్కుల చట్టం అమలు కోసం నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను, కాల పరిమితితో రూపొందించుకోవాలి.

★ క్లయిముల పరిష్కారంలో ప్రధాన సమస్య సాగుభూమిని గుర్తించే పటం (Map) రూపొందించడం. ఇందుకుగాను జియో (Geo) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి.

క్లయిముల పరిష్కారంలో ప్రధాన సమస్య సాగుభూమిని గుర్తించే పటం (Map) రూపొందించడం. ఇందుకుగాను జియో (Geo) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి.

★ శాశ్వత ప్రాతిపదికన అటవీ హక్కులను గుర్తించిన భూములకు ఉమ్మడి పటాలు (Maps), అలాగే కుటుంబ సాగు భూముల పటాలను (Maps) రూపొందించి, హక్కుల రికార్డును తయారు చేయాలి.

★ హక్కుల రికార్డు పూర్తయిన తరువాత, ఆయా గ్రామ సభల నుండి తమ పరిధిలో అటవీ హక్కుల చట్టం అమలు ప్రక్రియ పూర్తయినట్లుగా ధృవ పత్రాలను పొందాలి.

★ రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటి (SLMC) సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా నిర్వహించాలి. అటవీ హక్కుల చట్టం అమలుపై ప్రతి నెలా సాధించిన ప్రగతిని గూర్చి ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలి.



★ అటవీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించే పనిని ప్రారంభించి, నెలవారీ నివేదికలు అందజేయాలి.

★ గిరిజన సంక్షేమ శాఖ, మిగిలిన అన్ని శాఖలను సమన్వయపరచేందుకు ఎప్పటికప్పుడు వీడియో సమావేశాలను నిర్వహించాలి.

★ ఎక్కడైతే ప్రాజెక్టులకు అటవీ భూ సేకరణ చేయదలిచారో అక్కడ అటవీ హక్కుల చట్టం అమలును త్వరితగతిన పూర్తి చెయ్యాలి.

**మన ముందున్న కర్తవ్యాలు**

మనం ఇప్పటి వరకు కేంద్ర గిరిజన సంక్షేమశాఖ నిర్వహించిన వీడియో సమావేశం అందులో ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి ప్రస్తావించిన సమస్యలు, చివరిగా వారి కార్యచరణ ప్రణాళికను గూర్చి తెలుసుకున్నాం. అయితే మనం చేయవలసిన పనులు ఏమిటో కూడా ఇప్పుడు చర్చించుకుందాం.

సామాజిక కార్యకర్తలు మరియు ఆదివాసీ యువ పరిచయ్ కార్యకర్తలు ఆయా గ్రామ పంచాయితీలలో అటవీ హక్కుల చట్టం అమలు తీరును ముందుగా సమీక్షించుకోవాలి. ఇంకా ఎన్నో వందల గ్రామాలలో ఆదివాసీల సాగు హక్కులు గుర్తింపుకు నోచుకోలేదు. 'ఇనుము వేడిగా ఉన్నప్పుడే దాన్ని వంచాలి' అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రాలను అడుగుతున్నందున, ఇదే సమయంలో మనం కూడా ఒత్తిడిని పెంచితే ప్రభుత్వంలో తప్పని సరిగా కదలిక వస్తుంది.

సామాజిక కార్యకర్తలు, ఆదివాసీ యువ పరిచయ్ కార్యకర్తలు ఆయా గ్రామ పంచాయితీలలో అటవీ హక్కుల చట్టం అమలు తీరును ముందుగా సమీక్షించుకోవాలి. ఇంకా ఎన్నో వందల గ్రామాలలో ఆదివాసీల సాగు హక్కులు గుర్తింపుకు నోచుకోలేదు. 'ఇనుము వేడిగా ఉన్నప్పుడే దాన్ని వంచాలి' అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రాలను అడుగుతున్నందున ఇదే సమయంలో మనం కూడా ఒత్తిడిని పెంచితే ప్రభుత్వంలో తప్పని సరిగా కదలిక వస్తుంది.

పంచాయితీ రాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం (PESA/పీసా)ను అనుసరించి గ్రామ సభలను ఏర్పాటు చేసారు. ఈ గ్రామ సభలు 2013 తరువాత ఏర్పాటయ్యాయి. కానీ ఈ పీసా గ్రామ సభలకన్నా ముందే పంచాయితీ స్థాయిలో అటవీ హక్కుల కమిటీ (FRC) లను వేసారు. నిజానికి ఇవి చట్టపరంగా చెల్లవు. అనేక చోట్ల అసలు అటవీ భూములతో ఏ సంబంధం లేనివారు ఈ కమిటీలలో వున్నారు. కొందరికి తాము సభ్యులమని కూడా తెలీదు. ఈ పరిస్థితుల్లో పాత కమిటీలను రద్దు చేసి, గ్రామ సభల వారీగా అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేయమని మనం అడగాలి.

అటవీ హక్కుల చట్టం అమలులో గిరిజన సంక్షేమశాఖ నోడల్ ఏజెన్సీ (సంధానకర్త) పాత్రను పోషించాలి. కానీ ఆ శాఖ అధికారులకే ఈ చట్టం గూర్చి అవగాహన లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే రెవెన్యూ, అటవీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులకు, అలాగే గ్రామ సభలకు, పంచాయితీలకు ఎంపికైన ఆదివాసీ ప్రజా ప్రతినిధులకు దీనిపై అవగాహన కల్పించాలి.

అటవీ హక్కుల చట్టం అమలులో గిరిజన సంక్షేమశాఖ నోడల్ ఏజెన్సీ (సంధానకర్త) పాత్రను పోషించాలి. కానీ ఆ శాఖ అధికారులకే ఆ చట్టం గూర్చి అవగాహన లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే రెవెన్యూ, అటవీ గిరిజన సంక్షేమ శాఖల అధికారులకు, గ్రామ సభలకు, పంచాయితీలకు ఎంపికైన ఆదివాసీ ప్రజా ప్రతినిధులకు దీనిపై అవగాహన కల్పించాలి.

అటవీ హక్కుల చట్టం అమలుకోసం ప్రత్యేకంగా నిధుల కేటాయింపు జరగాలి. కానీ ముందు చెప్పుకొన్న అధికారుల వీడియో సమావేశములో నిధులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావనా లేదు. ఐ.టి.డి.ఎ. (ITDA) లకు ప్రత్యేకంగా నిధులు, సిబ్బంది కేటాయించకుండా పనులు ముందుకు సాగవు. అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వం అంతటా చిత్తశుద్ధితో అమలుపరుస్తుందా లేక ఎక్కడ ప్రోజెక్టులకు అటవీ భూములు అవసరమో అక్కడ మాత్రమే అమలు చేస్తుందా? అనేది వేచిచూడాలి.



**పి.ఎస్. అజయ్ కుమార్,** MSW

ఆకు లేయదు, నీరు త్రాగదు, నేలని ప్రాకదు, ఏమిటా తీగ (కరెంటు తీగ)




# అమలుకాని ఆదివాసీ ఎజెండా

తెలంగాణా రాష్ట్రంలో మొత్తం ఆదివాసీల జనాభా 32.87 లక్షలు, అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో 9.34 శాతం. టి.ఆర్.ఎస్. పార్టీ 2014 ఎన్నికలలో ఎలాగైనా గెలుపొంది, అధికారంలోకి రావాలన్న ఒక బలమైన ఆకాంక్షతో, ఎన్నికల ప్రణాళికలో తెలంగాణా ఆదివాసీలకు వరాలజల్లు కురిపించింది. నిజంగా అది తన ఎన్నికల ఎజెండాను అమలు చేయదలచుకొంటే, అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ఒక సరైన మార్గదర్శకత్వమును వహిస్తూ, ఎప్పటికప్పుడు ఒక వాస్తవిక పరిశీలనను చేపడుతుండాలి. కానీ క్రొత్తగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రంలో మొదటిగా అధికారంలోకి వచ్చిన టి.ఆర్.ఎస్. పార్టీ, తను సంవత్సరకాల పాలన కాలంలో ఆదివాసీలకు తానిచ్చిన ఎన్నికల వాగ్దానాలను ఎంతవరకూ అమలుపరిచిందో పరిశీలించినట్లయితే, వీటిపట్ల దీనికి ఏమాత్రం చిత్తశుద్ధికానీ, ఆసక్తికానీ లేవని ఇట్టే తెలిసిపోతుంది. ఇది నిజంగా చాలా బాధాకరం.

ఆదివాసీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించడమనేది తెలంగాణా రాష్ట్రంలో ఒక ప్రధానమైన ఎన్నికల వాగ్దానం. 9శాతం ఉన్న ఆదివాసీ జనాభాను ప్రభుత్వం 12 శాతానికి ఎలా పెంచుతుందనేది బుర్రలు బద్దలు కొట్టుకొనే ప్రశ్న. నిజానికి ఈ విధమైన ఒక సరిక్రొత్త వాగ్దానం, ఒక చౌకబారు ఓటు బాంకు రాజకీయ వాగ్దానం తప్పా మరొకటికాదు. ఒక రెండు క్రొత్త కులాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడమనేది ఇందులో నిగూఢంగా దాగివున్న అంశం. ఇందుకు అనుగుణంగానే తెలంగాణా ప్రభుత్వం, తెలంగాణా రాష్ట్రంలో ఆదివాసీ జనాభా సాపేక్షిక పెరుగుదలను అధ్యయనం చేయడానికి మరియు షెడ్యూల్డ్ తెగల జాబితాలో వాల్మీకి బోయ మరియు కైతీలంబాడా కులాలను చేర్చడానికి వారి ప్రాతినిధ్యమును అంచనావేసే ఉద్దేశ్యంతోనూ ఒక పేనల్ (బృందాన్ని)ను ఈమధ్యనే నియమించింది. 1976లో కొన్ని గిరిజనేతర సముదాయాలను ఎస్.టి.ల జాబితాలో చేర్చడం మూలంగా గోండులు, కోయలు, కోలామ్స్, తోటీలు మరియు చెంచులు వంటి నిజమైన గిరిజన తెగలు తమ అభివృద్ధి అవసరాలు, సౌకర్యాల నుండి పూర్తిగా దూరమయ్యారు. ఈ కారణంగానే రాష్ట్రంలోని చాలామంది ఆదివాసీలు తీవ్ర అశాంతితో పోరాట బాట పట్టారు. క్రొత్తగా కలిపిన కులాల మూలంగా ఆదివాసీ జనాభా 1971-81ల మధ్య ఒక్కసారిగా రెట్టింపయ్యింది, పైగా 1976లో వచ్చిన ఈ ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా క్రొత్తగా చేర్చబడ్డ లంబాడా లేక బంజారా తెగ 11,58,000 జనాభాతో రాష్ట్రంలోనే ఒక అతిపెద్ద గిరిజన సమూహంగా అవతరించింది. నిజానికి ఇది చాలా గణనీయమైన పరిణామం.

**ఆదివాసీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించడమనేది తెలంగాణా రాష్ట్రంలో ఒక ప్రధానమైన ఎన్నికల వాగ్దానం. 9శాతం ఉన్న ఆదివాసీ జనాభాను ప్రభుత్వం 12 శాతానికి ఎలా పెంచుతుందనేది బుర్రలు బద్దలు కొట్టుకొనే ప్రశ్న. నిజానికి ఈ విధమైన ఒక సరిక్రొత్త వాగ్దానం, ఒక చౌకబారు ఓటు బాంకు రాజకీయ వాగ్దానం తప్పా మరొకటికాదు. ఒక రెండు క్రొత్త కులాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడమనేది ఇందులో నిగూఢంగా దాగివున్న అంశం.**

**టి.ఎస్.పి. నిధుల కేటాయింపు :** గిరిజన ఉప ప్రణాళిక (టి.ఎస్.పి)కు నిధులను కేటాయించి, ఖర్చుచేయడమనేది ప్రభుత్వం చట్టబద్ధంగా తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన బాధ్యత, అయితే దీనిపై ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడం విచారకరం. తన మొట్టమొదటి బడ్జెట్టులో తెలంగాణా ప్రభుత్వం 2014-15 ఆర్థిక సంవత్సరానికి గిరిజన ఉప ప్రణాళికకు కేటాయించింది రూ. 4,404 కోట్లు, అయితే దీనిలో చాలా తక్కువ డబ్బు మాత్రమే గిరిజన సముదాయాలకు చేరింది. 2015 ఫిబ్రవరిలో నోడల్ ఏజన్సీ సమర్పించిన నివేదిక ప్రకారం, ఉపాధి, శిక్షణ, వికలాంగుల సంక్షేమం, గృహ మరియు పంచాయతీరాజ్ శాఖలు మాత్రమే టి.ఎస్.పి.లో తమకు కేటాయించబడిన నిధులను నూటికి నూరు శాతం ఖర్చు చేయగలిగాయి. అటవీ, పురపాలక ప్రాంతాల నిర్వహణ మరియు నగరాభివృద్ధి, మహిళా సంక్షేమం మరియు శిశు అభివృద్ధి, వ్యవసాయం, విద్య మొదలైన శాఖలు తమకు కేటాయించబడిన మొత్తం టి.ఎస్.పి. నిధులలో కేవలం 50 శాతాన్ని మాత్రమే ఖర్చు చేసాయి. సర్వశిక్షా అభియాన్, ఇంజనీరింగు శాఖలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక్కటంటే ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు.

**గిరిజన ఉప ప్రణాళిక (టి.ఎస్.పి)కు నిధులను కేటాయించి, ఖర్చుచేయడమనేది చట్టబద్ధంగా ప్రభుత్వ తప్పనిసరి బాధ్యత, అయితే దీనిపై ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడం విచారకరం. 2014-15 ఆర్థిక సంవత్సరానికి గానూ, తన మొట్టమొదటి బడ్జెట్టులో తెలంగాణా ప్రభుత్వం గిరిజన ఉప ప్రణాళికకు కేటాయించింది, రూ. 4,404 కోట్లు, అయితే దీనిలో చాలా తక్కువ డబ్బు మాత్రమే గిరిజన సముదాయాలకు చేరింది.**

**విద్య :** ఉన్నత చదువులకోసం విదేశాలకు వెళ్ళే ఆదివాసీ విద్యార్థులకు, వారి కుటుంబ ఆదాయంతో పనిలేకుండా ఒక్కొక్కరికి 25 లక్షలు గ్రాంటు మంజూరు చేస్తానని టి.ఆర్.ఎస్. తన ఎన్నికల మానిఫెస్టోలో ఎంతో ఆర్భాటంగా పేర్కొంది. కానీ ఇదే టి.ఆర్.ఎస్.పార్టీ, అధికారంలోకి వచ్చిన వెంటనే తన వాగ్దానాన్ని తుంగలో తొక్కి, ఒక్కొక్క విద్యార్థికి కేవలం 10 లక్షల ఆర్థిక సహాయాన్ని మాత్రమే అందజేసే పాత పద్ధతినే (అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ ఫండ్ విదేశీ విద్యానిధి) నేటికీ కొనసాగిస్తుంది. పైగా ఎప్పటిలానే 2.5 లక్షల కంటే అధిక వార్షిక ఆదాయం కలిగిన ఆదివాసీ కుటుంబాలను దీని నుండి మినహాయించడం కూడా జరుగుతుంది.

**ఆదివాసీలకు భూమి కేటాయింపు నిరాకరణ :** టి.ఆర్.ఎస్. ఎన్నికల ప్రణాళికలో, భూమిలేని పేద ఆదివాసీ కుటుంబం ఒక్కొక్క దానికి 3 ఎకరాల భూమిని కేటాయించడం మరొక ముఖ్య వాగ్దానం, అది ఈనాటి వరకూ ఎక్కడా అమలు జరిగిన జాడే లేదు. 1/70 భూ బదిలీ నియంత్రణ చట్టాన్ని అంకిత భావంతో అమలు చేస్తానని కూడా ఇది మాట ఇచ్చింది. కానీ తెలంగాణా షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనేతరుల స్వాధీనంలో ఉన్న భూవిస్తీర్ణమును కనుక ఒకసారి పరిశీలించినట్లయితే, ఇక్కడ ఆదివాసీ భూ పరాయీకరణ ఎంత విస్తృత స్థాయిలో వుందో ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. ఆ వివరాలను క్రింది పట్టికలో స్పష్టంగా చూడవచ్చు.

**టి.ఆర్.ఎస్. ఎన్నికల ప్రణాళికలో భూమిలేని పేద ఆదివాసీ కుటుంబం ఒక్కొక్క దానికి 3 ఎకరాల భూమి కేటాయింపు మరొక ముఖ్య వాగ్దానం, అది ఈనాటి వరకూ ఎక్కడా అమలు జరిగిన జాడే లేదు.**

**పట్టిక 1: తెలంగాణా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల స్వాధీనంలో ఉన్న భూ విస్తీర్ణం :**

| వ.సం. | జిల్లాపేరు | షెడ్యూల్డ్ ప్రాంతాల్లో మొత్తం భూమి (ఎకరాల్లో) | గిరిజనేతరుల స్వాధీనంలోవున్న భూమి (ఎకరాల్లో) | శాతం |
|---|---|---|---|---|
| 1. | ఖమ్మం | 771605.00 | 407368.33 | 52.79 |
| 2. | వరంగల్ | 142533.00 | 102104.50 | 71.63 |
| 3. | అదిలాబాద్ | 297171.00 | 180349.40 | 60.68 |
| 4. | మహబూబ్‌నగర్ | 42391.00 | 1444.18 | 3.40 |
| | మొత్తం | **1253700.00** | **691266.41** | **55.13** |

(ఆధారం : గిరిజన సంక్షేమశాఖ నివేదిక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1995)

**ఆరు ఈతల నక్కకు మూడు ఈతల నక్క ముక్క నేర్పిందట !**

తెలంగాణా రాష్ట్రంలో పరాయీకరణకు గురైన ఆదివాసీ భూముల మొత్తం విస్తీర్ణం, షెడ్యూల్డ్ ప్రాంతంలోని మొత్తం భూమితో పోలిస్తే దాదాపుగా 55 శాతానికి పైబడి వుండడం నిజంగా విచారకరం. ఈ విషయానికి సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకోవడంలో భూమి బదిలీ నిషేద చట్టం రూపొందించబడిన తరువాత కూడా తెలంగాణా ప్రభుత్వం ఉదాసీన వైఖరిని యదాతదంగా కొనసాగడం కడు శోచనీయం. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఆదివాసీల భూమి పరాయీకరణ గురించి ఏమాత్రం కలత చెందడం లేదనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం. ఇందుకు సంబంధించిన వివరాలను క్రింది పట్టికలో చూడవచ్చు.

**పట్టిక 2 : గిరిజనుల భూమి పరాయీకరణ కేసులు : న్యాయవిచారణల ఫలితం**

మార్చి, 2015 నుండి నేటివరకూ ఎల్.టి.ఆర్. క్రింద గుర్తింపబడిన కేసులు మరియు వాటి పరిష్కార వివరాలు : (విస్తీర్ణం ఎకరాల్లో)

| వ.సం. | జిల్లా | గుర్తించిన మొత్తం కేసులు | | విచారణ పూర్తయి, తీర్పు వచ్చిన కేసులు | | ఎస్.టి.లకు అనుకూలంగా తీర్పు వచ్చిన కేసులు | | గిరిజనేతరులకు అనుకూలంగా తీర్పు వచ్చిన కేసులు (వీటిపై ప్రభుత్వం పై కోర్టుల్లో తిరిగి కేసులు వేయనేలేదు) | | గిరిజనులకు తిరిగి వచ్చిన భూమి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం |
| 1. | ఖమ్మం | 34542 | 129825 | 34160 | 128719 | 19313 | 60740 | 14847 | 67979 | 14402 | 48908 |
| 2. | వరంగల్ | 9906 | 23077 | 9862 | 22948 | 7484 | 16100 | 2378 | 6848 | 4905 | 9018 |
| 3. | అదిలాబాదు | 8311 | 54421 | 7883 | 53010 | 4334 | 28511 | 3549 | 24499 | 3386 | 23893 |
| 4. | మహబూబ్‌నగర్ | 16 | 65 | 6 | 25 | 4 | 10 | 2 | 15 | 2 | 10 |
| | **మొత్తం** | **52775** | **207388** | **51911** | **204702** | **31135** | **105361** | **20776** | **99341** | **22695** | **81829** |

(ఆధారం : తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ నుండి సేకరించిన సమాచారం ఆధారంగా కంప్యూటరులో సంకలనం చేయబద్ద డేటా)

తెలంగాణాలో మొత్తం 2,07,388 ఎకరాల విస్తీర్ణంనకు సంబంధించి 52,775 భూవివాదాలకుగానూ స్పెషల్ డిప్యూటీకలెక్టర్ల కోర్టులు (SDS's) మార్చి 2015 నాటికి 2,04,702 ఎకరాలకు సంబందించిన 51,911 కేసులను పరిష్కరించగలిగాయి. వీటిలో1,05,361 ఎకరాల విస్తీర్ణంనకు సంబంధించిన 31,135 కేసుల్లో గిరిజనులకు అనుకూలంగా తీర్పులు వచ్చాయి. అయితే, చట్ట అమలు యంత్రాంగం మాత్రం అదీ ఎంతో కష్టంమీద కేవలం 22,695 కేసులకు సంబంధించి 81,828 ఎకరాల భూమిని మాత్రమే తిరిగి గిరిజనులకు అప్పగించగలిగింది. అదే సమయంలో 99,341 ఎకరాల భూమికి సంబంధించిన, 20,776 కేసుల్లో గిరిజనేతరులే కోర్టులో గెలుపొందారు. అంటే ఆ భూమంతా ఇప్పటికీ వారి స్వాధీనంలోనే ఉండిపోయింది. మార్చి 2015లో అధికార వర్గాలు సమర్పించిన నివేదికలను బట్టి చూస్తే, భూమి బదిలీకి సంబంధించిన కేసుల్లో భూమిని తిరిగి స్వాధీనపరచుకొనగలగడంలో ఆదివాసీలు 60శాతం విజయం సాధిస్తే, గిరిజనేతరులు 40 శాతం సాధించారు. ఇప్పటివరకూ పరిష్కారమైన కేసుల ద్వారా గిరిజనేతరుల స్వాధీనం నుండి ఆదివాసీలు తిరిగి స్వాధీనం చేసుకొనగలిగిన భూమి, వివాదంలోవున్న మొత్తం భూమిలో కేవలం 51 శాతం మాత్రమే. మిగిలిన 49% భూమి ఇప్పటికీ గిరిజనేతరుల స్వాధీనంలోనే వుంది, అలాగే



**తెలంగాణా రాష్ట్రంలో పరాయీకరణకు గురైన ఆదివాసీ భూముల మొత్తం విస్తీర్ణం, షెడ్యూల్డ్ ప్రాంతంలోని మొత్తం భూమితో పోలిస్తే దాదాపుగా 55 శాతానికి పైబడి వుండడం నిజంగా ఎంతో విచారకరం.**

కేసులపరంగా చూస్తే, మొత్తం కేసుల్లో 73% కేసుల్లో మాత్రమే గిరిజనులకు అనుకూలంగా తీర్పులు వచ్చాయి, తద్వారా వివాదంలో ఉన్న భూమిలో 78% భూమి మాత్రమే భౌతికంగా తిరిగి ఆదివాసీలకు దక్కింది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల కోర్టులు (SDS's) ఆదివాసీలకు అనుకూలంగా ఇచ్చిన ఉత్తర్వులను (తీర్పులను) అమలు పరచడంలో సంబంధిత అధికార యంత్రాంగం చూపిన ఉదాసీన వైఖరి మరియు నిర్లక్ష్యమే ఇందుకు ముఖ్యకారణం. పైగా ఈ ఉత్తర్వుల అమలులో జరిగిన వైఫల్యాల గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలిసినప్పటికీ వీటని అధిగమించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

1/70 చట్టం అమలుకు ప్రభుత్వం ఏమాత్రం ప్రాముఖ్యత ఇస్తుందనేదానికి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కోర్టుల్లో వివిధ స్థాయిల్లో ఎప్పటి నుండో భర్తీకాకుండా పడివున్న ఉద్యోగాలే ప్రబల నిదర్శనం. తెలంగాణా రాష్ట్రంలో దీని అమలు యంత్రాంగం (ఇంప్లిమెంటేషన్ మెషినరీ)నకు సంబంధించి భద్రాచలం, ఏటూరు నాగారం మరియు ఉట్నూరుల్లో మొత్తం మూడు పదవులు (పోస్టులు) వుంటే, మార్చి 2015 నాటికి కేవలం ఒకే ఒక సభ్యుడు భద్రాచలం డివిజన్లో పనిచేస్తున్నాడు. మిగిలిన రెండు పదవులు ఖాళీగానే ఉన్నాయి. ఇంకా దురదృష్టకర విషయం ఏమిటంటే ప్రస్తుత టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వరంగల్ & ఖమ్మం జిల్లాల్లో అనేక చోట్ల ఎందరో ఆదివాసీలను అటవీభూముల నుండి బలవంతంగా వెళ్ళగొడుతుంది. పైగా అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 క్రింద ఇకపై ఎటువంటి ధరఖాస్తులను స్వీకరించరాదనే ఒక దుర్మార్గపు నిర్ణయాన్ని కూడా తీసుకుంది. దీన్ని ఎంతోమంది ఆదివాసీలు, ఎన్నో మానవహక్కుల సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

భారత అటవీ ప్రాంతాలలో ఎన్నో యేళ్లుగా నివసిస్తున్న అనేక మిలియన్ల మంది ఆదివాసీలు మరియు ఇతర అటవీ నివాసులకు జరిగిన ఒక చారిత్రక అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దాలనే ఒక సదుద్దేశ్యంతో అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 రూపొందించబడింది. ఈచట్టంలో రెండు కీలక అంశాలు ఉన్నాయి. ఒకటి వ్యక్తిగత హక్కులు, రెండవది ఉమ్మడి హక్కులు (కమ్యూనిటీరైట్స్). అటువంటి ఈ చట్టం అమలు తీరును పరిశీలించినా కూడా, గిరిజనుల అటవీ హక్కులకు తెలంగాణా ప్రభుత్వం ఏమాత్రం గుర్తింపు నివ్వడం లేదన్న విషయం ఇట్టే తెలిసిపోతుంది. తెలంగాణాలో అటవీ ప్రాంతాలను ఆనుకొని దాదాపుగా 1968 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ ప్రాంతాల నుండి 8,37,675 ఎకరాల విస్తీర్ణంనకు సంబంధించి, ప్రభుత్వం మొత్తం 2,31,368 వ్యక్తిగత ధరఖాస్తుల (క్లైమ్స్)ను అందుకొంది, ఇందులో 3,49,164 ఎకరాల అటవీభూమికి సంబంధించిన 93,969 ధరఖాస్తులను ప్రభుత్వం ఏకపక్షంగా తిరస్కరించింది. ఈ చట్టం క్రింద ఇలా తిరస్కరించబడిన మొత్తం భూమిలో ఇది 40 శాతం. కేవలం 96,238 వ్యక్తిగత క్లైమ్స్‌కు సంబంధించి, 3,13,982 ఎకరాల భూమికి మాత్రమే అంటే ప్రభుత్వం అందుకొన్న మొత్తం క్లైమ్స్‌లో కేవలం 41 శాతానికి మాత్రమే అటవీభూమిపై హక్కు పత్రాలను జారీ చేసింది.

ఇది చాలదన్నట్లు, గిరిజనులు తమ చుట్టుప్రక్కల అడవుల నుండి అటవీ ఉత్పత్తులను సేకరించుకోవడానికి మరియు అటవీభూములను సాగుచేసుకోవడానికి వీలు లేకుండా, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 గిరిజనులకు కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తూ, తెలంగాణా రాష్ట్రంలోని అటవీశాఖ, ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి, జూలూరుపాడు, మరియు చంద్రుగొండ మండలాల్లోని అటవీ ప్రాంతం చుట్టూ, ఎంతో పొడవైన మరియు లోతైన కందకాల (ట్రెంచ్)ను త్రవ్వించే ప్రయత్నం చేస్తుంది. అటవీ సంరక్షణ మరియు పునరుద్ధరణల పేరుతో తెలంగాణా ప్రభుత్వం ఇలా పలురకాల



**వివాదంలో ఉన్న భూమిలో భౌతికంగా 78% భూమి మాత్రమే తిరిగి ఆదివాసీలకు తిరిగి దక్కింది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల కోర్టులు (SDS's) ఆదివాసీలకు అనుకూలంగా ఇచ్చిన ఉత్తర్వులను (తీర్పులను) సంబంధిత అధికార యంత్రాంగం అమలు పరచడంలో చూపిన ఉదాసీన వైఖరి మరియు నిర్లక్ష్యమే ఇందుకు ముఖ్యకారణం.**

**భారత అటవీ ప్రాంతాలలో ఎన్నో యేళ్లుగా నివసిస్తున్న అనేక మిలియన్ల మంది ఆదివాసీలు మరియు ఇతర అటవీ నివాసులకు జరిగిన ఒక చారిత్రక అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దాలనే ఒక సదుద్దేశ్యంతో అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 రూపొందించబడింది. ఈచట్టంలో రెండు కీలక అంశాలు, ఒకటి వ్యక్తిగత హక్కులు, రెండవది ఉమ్మడి హక్కులు (కమ్యూనిటీరైట్స్)**

**ఉట్టికి కట్టి పడేస్తే కనిపించదు (సూది)**

గిరిజన వ్యతిరేక చర్యలను చేపడుతూ, గిరిజనుల మధ్య ఒక రకమైన భయాందోళనలను తీవ్రమైన అశాంతిని నిరంతరంగా సృష్టిస్తుంది. పైగా వీటిని గుర్తించడానికి ఇది ఏమాత్రం ఇష్టపడడం లేదు సరికదా, కావాలనే ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా కూడా కన్పిస్తుంది. గిరిజన ఆవాసాలు లేక తండాల ఆధారంగా గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేస్తాననే మరో ముఖ్య ఎన్నికల వాగ్దానాన్ని కూడా టి.ఆర్.ఎస్. పార్టీ తుంగలో తొక్కింది.

**ముగింపు :** తెలంగాణాలో ప్రస్తుతం అధికారంలో ఉన్న టి.ఆర్.ఎస్. పార్టీ, షెడ్యూల్డ్ తెగలకు తానిచ్చిన అనేక రకాల ఎన్నికల వాగ్దానాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమవడమే కాకుండా, వాటిలో కనీసం ఏ కొన్నింటినైనా నెరవేర్చేందుకు ప్రయత్నంచకపోవడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. మొత్తం రాష్ట్ర జనాభాలో కేవలం 10 శాతం కంటే కూడా తక్కువగా ఉన్న, ఎంతో వెనుకబడివున్న మరియు ఒక భారీ స్థాయిలో నిరంతరంగా దోపిడీకి గురవుతున్న ఒక నిస్సహాయక ప్రజా సమూహంగా ఈ ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం నిజానికి ప్రప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలి. దురదృష్టవశాత్తూ, ఎస్.టి.లకు 12 శాతం రిజర్వేషను, వాల్మీకి బోయ మరియు కైతీలంబాడా తెగలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడం వంటి రాజకీయ (కుట్రపూరిత) వాగ్దానాల మూలంగా ఆదివాసీ తెగల మధ్య అంతర్గత కలహాలు, అసమానతలు అంతకంతకూ పెరిగిపోవడంతోపాటు, రాష్ట్రంలో గిరిజనులందరి కోసం ఏర్పాటు చేయబడిన ప్రయోజనాలు కేవలం ఒకే ఒక్క షెడ్యూల్డ్ తెగ లంబాడాలు మాత్రమే అనుభవించడం వంటి సమస్యలు ఇప్పటికే ఆదివాసీ సమాజాలను ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా, ప్రస్తుత పరిణామాలు వీరిని మరింత దుర్భర స్థితికి నెట్టివేస్తున్నాయి.

1976 వ సంవత్సరంలో ఒక రాజకీయ డిమాండును సంతృప్తి పరచడానికి ఆంధ్రప్రదేశ్‌లో సుగాలి లేక లంబాడాలను షెడ్యూల్డ్ తెగగా ప్రకటించడమైంది. ఈ నోటిఫికేషను కారణంగానే కాలక్రమంలో షెడ్యూల్డ్ తెగల మధ్య అభివృద్ధి అంతరాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఫలితంగా కోయ, గోండు, మరి కొన్ని ఇతర తెగలవారు లంబాడాలను ఎస్.టి. జాబితా నుండి తొలగించాలని నేడు గట్టిగా డిమాండు చేస్తున్నారు. వీటన్నిటి ఫలితంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న విభేధాలను తొలగించగలగడంలో గత ప్రభుత్వాలన్నీ విఫలమవుతూనే వచ్చాయి. దీనికి తోడు మరిన్ని కులాలను ఎస్.టి. జాబితాలో చేరుస్తామంటూ ప్రస్తుత ప్రభుత్వాలు చేసే వాగ్దానాలు వారి సమస్యలను మరింత పెంచడానికే దోహదపడతాయి తప్పా మరేమి కాదు. తెలంగాణాలో సంఖ్యా పరంగా బహు తక్కువ పరిమాణంలో గల ప్రజా సమూహాలు ముఖ్యంగా అత్యంత వెనుకబడ్డ ఆదిమ తెగల (PVTGs) సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు పరచగలిగేలా సంబందిత వ్యవస్థలను సంస్కరించడంలోనూ, వాటి సామర్థ్యాలను పెంపొందించడంలోనూ ప్రభుత్వాలన్నీ పూర్తిగా విఫలం కావడం నిజంగా దురదృష్టకరం.

ప్రస్తుతం గ్రామ పంచాయితీలుగా మారుతున్న ఈ తండాల విషయంలో ప్రభుత్వం తానిచ్చిన వాగ్దానాలపై ఇకనైనా శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనులను స్వయం పాలనకు సంసిద్దులను చేసేందుకు గిరిజన స్వయం ప్రతిపత్తి మండలు (ట్రైబల్ అటానమస్ కౌన్సిల్స్) లను ఏర్పాటు చేయమని, షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయితీల విస్తరణ చట్టం (PESA), 1996 ఇప్పటికే రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒక ఆవాస గ్రామాన్నైనా లేక ఆవాస గ్రామాల సమూహన్నైనా కూడా ఈ పెసా చట్టం, 1996 ఒక గ్రామ రాజ్యంగా అంగీకరిస్తుంది. అదేవిధంగా పెసా చట్టం క్రింద ఒక గ్రామానికి ఇచ్చిన అర్ధాన్ని ఇతర మైదాన ప్రాంత గ్రామాలకు కూడా ప్రభుత్వం విస్తరింప చేయవచ్చు. పరిపాలనకు అంతగా అనువుగాలేని గ్రామ



(మిగతా భాగం పేజి నెం. 25లో చూడండి)

తెలంగాణాలో ప్రస్తుతం అధికారంలో వున్న టి.ఆర్.ఎస్. పార్టీ, షెడ్యూల్డ్ తెగలకు తానిచ్చిన అనేక రకాల ఎన్నికల వాగ్దానాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమవడమే కాకుండా, తానిచ్చిన వాటిలో కనీసం కొన్నింటినైనా నెరవేర్చే దిశగా ఏమాత్రం చర్యలను చేపట్టకపోవడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. మొత్తం రాష్ట్ర జనాభాలో కేవలం 10 శాతం కంటే కూడా తక్కువగా ఉన్న మరియు అత్యంత వెనుకబడివున్న ఒక భారీ స్థాయిలో నిరంతరంగా దోపిడీకి గురవుతున్న ఒక ప్రజా సమూహంగా ఈ ఆదివాసీలకు ప్రభుత్వం నిజానికి, ప్రప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాల్సి వుంది.

తెలంగాణాలో సంఖ్యా పరంగా బహు తక్కువ పరిమాణంలో గల ప్రజా సమూహాలుగా ముఖ్యంగా బాగా వెనుకబడ్డ ఆదివాసీ తెగల (PVTGs) సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు పరచగలిగేలా సంబందిత వ్యవస్థలను సంస్కరించడంలోనూ వాటి సామర్థ్యాలను పెంపొందించడంలోనూ ప్రభుత్వాలన్నీ పూర్తిగా విఫలం కావడం నిజంగా శోచనీయం.

# గిరిజన ముఖ్య చట్టాలపై అవగాహనా కార్యక్రమం





అటవీ హక్కుల గుర్తింపు చట్టం, పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణచట్టం (పెసా), మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామిచట్టం మరియు భూమి బదిలీ నియంత్రణ చట్టం 1/70 వంటి కొన్ని ముఖ్యమైన గిరిజన చట్టాలపై ఆదివాసీ యువతకు ఒక అవగాహనా కార్యక్రమం పాడేరులోని మసీదు భవనం నందు మూడు రోజులపాటు (సెప్టెంబరు 26 నుండి 28 వరకూ) లయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింపబడింది. తూర్పు గోదావరి జిల్లా నుండి 16 మంది విశాఖ జిల్లా నుండి 16 మంది మొత్తం 32 మంది ఆదివాసీ యమీవత దీనిలో పాల్గొన్నారు. గత 25 సంవత్సరాలుగా ఆదివాసీల అభివృద్ధికి ముఖ్యంగా చట్టాల సక్రమ అమలు కొరకు నిర్విరామంగా కృషి చేస్తున్న సామాజిక  సేవా కార్యకర్త శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆదివాసీ యువతీయువకులకు ఈ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలనేది చదువు కొన్న ఆదివాసీ యువత కొంతవరకైనా తెలుసుకొని, గ్రామంలోని తోటి ఆదివాసీలకు తెలియజెప్పాలని, తద్వారా తమ ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం తమ ప్రధమ కర్తవ్యమని ప్రతీఒక్కరు భావించాలని ఈ సందర్భంగా అజయ్‌కుమార్ అన్నారు. ప్రస్తుత సంవత్సరం ఉపాధి హామి పథకంలో పని దినాలను 100 నుండి 150కి పెంచారని, ప్రస్తుతం ఈ పథకం క్రింద రోజుకు కనీస వేతనం రూ. 189/-లు వుందని, ప్రతీ ఒక్క ఆదివాసీ కుటుంబం దీన్ని ఉపయోగించుకొనేలా చూడాలని యువతను కోరారు. డిశంబరు 13, 2005కు పూర్వం నుండి కొండపోడు చేస్తున్నరైతులందరికీ, అటవీ భూమిపై చట్టం ప్రకారం హక్కు లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కులు యువతకు ఉపాధి హామి, విషయంలో ధరఖాస్తులు చేసే విధానం నుండి వాటిలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కారాల గురించి, గ్రామసభల నిర్వహణ, స్వయంపాలనలలో యువత పాత్ర మొదలైన అనేక విషయాలు ఈ మూడురోజుల కార్యక్రమాలు వివరించబడ్డాయి. లయసంస్థకు చెందిన యువత, మహిళా సాధికారత విభాగం (పరిచయ్) ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు ఈ. గౌరీశంకర్, ఎన్. శ్రీను, కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఎన్. శ్రీను**
ఫీల్డ్ కో-ఆర్డినేటర్, పరిచయ్



**'కోడీ, నీ రెట్ట మందు' అంటే కొట్టెక్కి కూర్చుందట**




# దున్నే వాడికే భూమి

**పరిచయం :** స్వాతంత్ర్యానంతరం దేశంలో చేపట్టిన భూ సంస్కరణల నేపథ్యం, వాటి వెనుకనున్న స్ఫూర్తి, తార్కిక దృష్టిని మనసులో పెట్టుకొని వాటి అమలును పరిశీలించినప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో ఏమంత ప్రగతి కన్పించలేదని, భూమిని మధ్య దళారుల నుండి తప్పించి, దానిపైనే ప్రత్యక్షంగా ఆధారపడి బ్రతికే మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు దాన్ని చేరువ చేసే ప్రయత్నాలు ఏనాడో ప్రారంభమైనప్పటికీ, ఈనాటికీ 'దున్నేవాడికే భూమి' అన్న నినాదం సాఫల్యం కాలేదన్న అంశాన్ని మరియు అందుకు సంబంధించిన కార్య కారణ సంబంధాలను, పరిస్థితులను గత రెండు సంచికల్లో తెలుసుకొన్నాం. ముఖ్యంగా మొదటి భాగంలో ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితులను, రెండవ భాగంలో నూతనంగా అవతరించిన తెలంగాణా రాష్ట్రంలోని పరిస్థితులను గురించి చర్చించుకున్నాం. ప్రస్తుత సంచిక (మూడవ భాగం)లో వ్యవసాయేతర భూస్వాముల నుండి భూమిని స్వాధీనం చేసుకొని, దున్నేవాడికే భూమిని అప్పగించేందుకు ఇతర రాష్ట్రాల్లో వచ్చిన వివిధ చట్టాలు, వాటి అమలు పరిస్థితిని పరిశీలిద్దాం.

**3. ఇతర రాష్ట్రాలలో ఉన్న చట్టాలు - వాటి అమలు అనుభవాలు :**

వ్యవసాయం చెయ్యనివారు వ్యవసాయ భూములు కొనకుండా హైదరాబాద్ రాష్ట్రంలో ఒక చట్టం వున్నప్పటికీ, అది సరిగ్గా అమలుకాలేదు. ఈ చట్టం అమలు చేయడంలో క్షేత్రస్థాయిలో వస్తున్న కొన్ని సమస్యలను అధిగమించడానికి 1951, 1954, 1956లలో ఈ చట్టానికి కొన్ని సవరణలు తీసుకువచ్చారు. తెలంగాణ-ఆంధ్రా రాష్ట్రాలు కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత ఈ చట్టం ఎప్పుడూ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. పైగా 1969లో చట్టంలోని ముఖ్యమైన అధ్యాయాలను తొలగించారు.

ఇలాంటి నియమాలే వున్న చట్టాలు మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాలలో కూడా వున్నప్పటికీ వ్యవసాయ భూములు వ్యవసాయం చెయ్యనివారికి బదిలీకాకుండా ఇవి పూర్తిస్థాయిలో నియంత్రించలేకపోయాయి. ఈ చట్టాల అమలు కూడా భూ సంస్కరణ చట్టాల మాదిరిగానే పలు మినహాయింపులు, లోపాలతో కూడి వుండి సక్రమంగా అమలుకాలేదు. అయితే ఈ లోపాలు ఎన్ని వున్నప్పటికీ వ్యవసాయ భూముల బదిలీని, వాటి ధరలను ఇవి ఎంతోకొంత నియంత్రించగలిగాయని మాత్రం చెప్పవచ్చు.

**వ్యవసాయం చెయ్యనివారు వ్యవసాయ భూములు కొనకుండా హైదరాబాద్ రాష్ట్రంలో ఒక చట్టం వున్నప్పటికీ, అది సరిగ్గా అమలుకాలేదు. ఈ చట్టం అమలు చేయడంలో క్షేత్రస్థాయిలో వస్తున్న కొన్ని సమస్యలను అధిగమించడానికి 1951, 1954, 1956లలో ఈ చట్టానికి కొన్ని సవరణలు తీసుకువచ్చారు. తెలంగాణ-ఆంధ్రా రాష్ట్రాలు కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత ఈ చట్టం ఎప్పుడూ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. పైగా 1969లో చట్టంలోని ముఖ్యమైన అధ్యాయాలను తొలగించారు.**

ఈమధ్య కాలంలో ముఖ్యంగా 2000 సంవత్సరానికి ముందు నుండి పారిశ్రామీకరణ, పట్టణీకరణ పేరుతో పారిశ్రామికాధిపతులు, కార్పొరేట్ కంపెనీలు, సట్టా (స్పెక్యులేషన్) వ్యాపారస్థులు, పెట్టుబడిదారులు తాము భారీస్థాయిలో భూములు కొనుగోలు చేయడానికి చట్టాలలో తమకు అడ్డుగావున్న నిబంధనలను బలహీనపరచే ప్రయత్నాలు అనేకం చేస్తూ వచ్చారు.

ఈ మధ్యకాలంలో ముఖ్యంగా 2000 సంవత్సరానికి ముందు నుండి పారిశ్రామీకరణ, పట్టణీకరణ పేరుతో పారిశ్రామికాధిపతులు, కార్పొరేట్ కంపెనీలు, సట్టా (స్పెక్యులేషన్) వ్యాపార పెట్టుబడిదారులు భారీస్థాయిలో భూములు కొనుగోలు చేయడానికి ఈ చట్టాలలో తమకు అడ్డుగావున్న నిబంధనలను బలహీనపరచే ప్రయత్నాలు అనేకం చేస్తూ వచ్చారు.

ఎవరైనా ఒక వ్యక్తి వ్యవసాయ భూమి కొనుగోలు చేయాలంటే అతనికి అదే రాష్ట్రంలో మరోచోట వ్యవసాయ భూమి వుండాలనే నిబంధనను సుప్రీంకోర్టు ఇచ్చిన ఒక తీర్పును ఆధారంగా చేసుకొని గుజరాత్‌లో చేసినట్లుగానే ఇక్కడ కూడా తీసేసారు. దేశంలో మరెక్కడైనా వ్యవసాయ భూమి వుంటే అతను రాష్ట్రంలో వ్యవసాయ భూమిని కొనవచ్చుననే సవరణ తెచ్చారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, పారిశ్రామికీకరణకు ప్రోత్సాహం పేరుతో కంపెనీలు భారీగా భూములు కొనుగోలు చేయడానికి వీలుగా ప్రభుత్వం 1948 కౌలుదారి చట్టంలోని రెండు ముఖ్యమైన నియమాలను తీసేసింది.

★ వ్యవసాయ భూమిని కొనుగోలు చేయాలంటే, ఆ వ్యక్తి ఆ భూమిని కలిగివున్న ప్రాంతానికి 8 కి.మీ. లోపు నివాసం వుండాలనే నియమం.

★ వ్యవసాయ భూమిలో పరిశ్రమ పెట్టాలంటే జిల్లా కలెక్టరు అనుమతి తీసుకోవాలనే నియమం. ఈ రెండు నియమాలను తొలగించారు.

2014లో మహారాష్ట్రలో, బొంబాయి కౌలుదారి చట్టం సెక్షన్ 43ను సవరించారు. భూమి అమ్మకం లేదా కొనుగోలు జరిగి 10 సంవత్సరాలు దాటిన తరువాత వ్యవసాయ భూములపై జరిపే లావాదేవీలు అనగా అమ్మకం, కానుక, మార్పిడి, తనఖా, కౌలువంటి వ్యవహారాలలో ఈక్రింది షరతులకు లోబడి కలెక్టరు నుండి అనుమతి తీసుకోవచ్చు.

★ భూమిని అమ్మదల్చుకున్నవారు ఆ భూమిపై ప్రభుత్వానికి వచ్చే శిస్తుకు 40 రెట్లు సొమ్మును "నజరానా"గా ప్రభుత్వానికి చెల్లించాలి.

★ వ్యవసాయం చేసేవారు మాత్రమే భూమిని కొనుగోలు చేయాలి.

★ భూ కమతాల గరిష్ట పరిమితి చట్టం అనుమతించిన పరిమితికి మించి భూమిని కలిగి వుండరాదు.

★ బొంబే ప్రివెన్షన్ ఆఫ్ ఫ్రాగ్మెంటేషన్ అండ్ కన్సోలిడేషన్ ఆఫ్ హోల్డింగ్స్ యాక్ట్, 1947లోని నిబంధనలను ఉల్లంఘించరాదు.

పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ భూమిని తీసుకోవచ్చనే మినహాయింపు కారణంగా వ్యవసాయం చేయనివారు భూమిని పొందటానికి, వ్యవసాయేతర అవసరాలకు భూమిని మార్పిడి చేయడానికి వీలు చిక్కింది.

కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయ భూములు కొనుగోలు చేయాలనుకునే వారికి విధించిన వార్షికాదాయ పరిమితిని 3 లక్షల వరకు పెంచుకుంటూవచ్చారు. పండ్లతోటల వంటి వాటికి ఇచ్చిన మినహాయింపు కారణంగా వ్యవసాయ భూముల బదిలీకి అవకాశం ఏర్పడింది. దీంతోబాటు పరిశ్రమల పేరుతో వ్యవసాయం చేయనివారు వ్యవసాయ భూములను కొనుగోలు చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరిగింది.

కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయ భూములు కొనుగోలు చేయాలనుకునే వారికి విధించిన వార్షికాదాయ పరిమితిని 3 లక్షల వరకు పెంచుకుంటూవచ్చారు. పండ్లతోటల వంటి వాటికి ఇచ్చిన మినహాయింపు కారణంగా వ్యవసాయ భూముల బదిలీకి అవకాశం ఏర్పడింది. దీంతోబాటు పరిశ్రమల పేరుతో వ్యవసాయం చేయనివారు వ్యవసాయ భూములను కొనుగోలు చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరిగింది.



**ఉన్నవి రెండే కాళ్ళు, రెండు తొక్కనిదే కదలదు (సైకిల్)**

అనుబంధం -1

**1. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ భూకమతాలు :**

| **వ్యక్తిగత కమతాలు** | | **ఉమ్మడి కమతాలు** | | **సంస్థాగత కమతాలు** | | **మొత్తం కమతాలు (ఎకరాల్లో)** | |
|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం |
| 7612350 | 8050101 | 3882 | 4832 | 4886 | 41508 | 7621118 | 8096441 |

ఆధారం - వ్యవసాయ గణాంకాలు 2010-11

**2. సన్న చిన్నకారు కమతాలు :**

| **సన్నకారు కమతాలు** (2.5 ఎకరాలకు తక్కువ) | | | | | **చిన్నకారు కమతాలు** (5 ఎకరాలకు లోపు) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | విస్తీర్ణం | మొత్తం సంఖ్యలో శాతం | మొత్తం విస్తీర్ణంలో శాతం | సగటు కమతం | సంఖ్య | విస్తీర్ణం ఎకరాల్లో | మొత్తంలో శాతం | విస్తీర్ణం శాతం | సగటు కమతం |
| 4983611 | 4320702 | 65 | 27 | 0.86 | 1591012 | 5626485 | 21 | 28 | 3.5 |

ఆధారం - వ్యవసాయ గణాంకాలు 2010-11

**3. ఆంధ్రప్రదేశ్‌లో సాగుదార్లు, వ్యవసాయ కార్మికుల వివరాలు :**

| వర్గీకరణ | ప్రధాన కార్మికులు | ఉపాంత (మార్జినల్) కార్మికులు | పు | స్త్రీ | మొత్తం | మొత్తం కార్మికులలో శాతం | గ్రామీణ కార్మికులలో శాతం |
|---|---|---|---|---|---|---|---|
| సాగుదార్లు | 3070723 | 245132 | 2331676 | 984179 | 3315855 | 14 | 18 |
| వ్యవసాయ కార్మికులు | 8557567 | 2420101 | 5563676 | 5413992 | 10977668 | 48 | 59 |

ఆధారం - 2011 జనాభా గణాంకాలు

**4. ఆంధ్రప్రదేశ్‌లో భూమిలేని కుటుంబాల వివరాలు :**

| మండలాల సంఖ్య | రెవిన్యూ గ్రామాల సంఖ్య | భూమి లేని కుటుంబాల వివరాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం కుటుంబాలు | | | భూమిలేని కుటుంబాలు | | | భూమిలేని కుటుంబాల శాతం | | |
| | | ఎస్.సి. | ఎస్.టి. | మొత్తం | ఎస్.సి. | ఎస్.టి. | మొత్తం | ఎస్.సి. | ఎస్.టి. | మొత్తం |
| 548 | 13,027 | 13,22,699 | 4,62,489 | 17,85,188 | 7,32,287 | 1,64,325 | 8,96,612 | 55 | 36 | 50 |

ఆధారం - సెర్ప్ **(SERP)** వారి ఎస్.సి. ఎస్.టి. భూమి సర్వే 2010.

అనుబంధం -2

**1. తెలంగాణలో వ్యవసాయ భూకమతాలు :**

| వ్యక్తిగత కమతాలు | | ఉమ్మడి కమతాలు | | సంస్థాగత కమతాలు | | మొత్తం కమతాలు (ఎకరాల్లో) | |
|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం | సంఖ్య | విస్తీర్ణం |
| 5550459 | 15452722 | 2723 | 13300 | 800 | 26042 | 55,53,982 | 1,54,92,062 |

ఆధారం - వ్యవసాయ గణాంకాలు 2010-11

**2. సన్న చిన్నకారు కమతాలు :**

| **సన్నకారు కమతాలు** (2.5 ఎకరాలకు తక్కువ) | | | | | **చిన్నకారు కమతాలు** (5 ఎకరాలకు లోపు) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | విస్తీర్ణం | మొత్తం సంఖ్యలో శాతం | మొత్తం విస్తీర్ణంలో శాతం | సగటు కమతం | సంఖ్య | విస్తీర్ణం ఎకరాల్లో | మొత్తంలో శాతం | విస్తీర్ణం శాతం | సగటు కమతం |
| 3441087 | 3916948 | 62 | 25 | 1.14 | 1327362 | 4673380 | 24 | 30 | 3.5 |

ఆధారం - వ్యవసాయ గణాంకాలు 2010-11

**3. తెలంగాణలో సాగుదార్లు, వ్యవసాయ కార్మికుల వివరాలు :**

| వర్గీకరణ | ప్రధాన కార్మికులు | ఉపాంత (మార్జినల్) కార్మికులు | పు | స్త్రీ | మొత్తం | మొత్తం కార్మికులలో శాతం | గ్రామీణ కార్మికులలో శాతం |
|---|---|---|---|---|---|---|---|
| సాగుదార్లు | 3016884 | 158783 | 2025628 | 1150039 | 3175667 | 19 | 27 |
| వ్యవసాయ కార్మికులు | 4644422 | 1345664 | 2566346 | 3423740 | 5990086 | 36 | 50 |

ఆధారం - 2011 జనాభా గణాంకాలు

**4. తెలంగాణలో భూమిలేని కుటుంబాల వివరాలు :**

| మండలాల సంఖ్య | రెవిన్యూ గ్రామాల సంఖ్య | భూమి లేని కుటుంబాల వివరాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం కుటుంబాలు | | | భూమిలేని కుటుంబాలు | | | భూమిలేని కుటుంబాల శాతం | | |
| | | ఎస్.సి. | ఎస్.టి. | మొత్తం | ఎస్.సి. | ఎస్.టి. | మొత్తం | ఎస్.సి. | ఎస్.టి. | మొత్తం |
| 429 | 9,352 | 9,38,027 | 5,52,034 | 14,90,061 | 2,90,971 | 1,03,779 | 3,94,750 | 31 | 19 | 26 |

ఆధారం - సెర్ప్ **(SERP)** వారి ఎస్.సి. ఎస్.టి. భూమి సర్వే 2010.

**కోళ్ళను తింటారా ? అంటే కాళ్ళు పారేస్తాము అన్నట్లు**

**అనుబంధం - 3 : పలు రాష్ట్రాలలోని శాసనాలు**

**పేదలకు అనుకూలమైన భూ సంస్కరణలకు సంబంధించిన రాజ్యాంగ సూత్రాలు :**

★ భూమిలేని సాగుదార్లకు భూములు ఇవ్వడం, సహకార సంస్థలను అభివృద్ధి చేయడం, భూ యాజమాన్యం, సాగు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటి ప్రయోజనాలను కూడా ప్రజా ప్రయోజనంగా నిర్వచించాలి **(గుజరాతు వ్యవసాయ భూముల పరిమితి చట్టం 1961)**

★ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు ఏ కొందరి చేతిలోనో కేంద్రీకృతం గాకుండా వ్యవసాయ వనరులపై హక్కులు, ప్రజలందరికీ అవి చెందే విధంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 39, క్లాజ్ (బి), (సి) చెప్పిన ఆదేశిక సూత్రాలను అమలు పర్చేందుకు, అలాగే ఆర్టికల్ 31 (సి)ని అనుసరించి ఈ చట్టాల్ని రూపొందించడమైనది. **(చాలా భూసంస్కరణ చట్టాలలో సర్వసాధారణంగా పేర్కొనబడే లక్ష్యాలు, కారణాలు ఇవే)**

**భూమిలేని సాగుదార్లకు భూములు ఇవ్వడం, సహకార సంస్థలను అభివృద్ధి చేయడం, భూ యాజమాన్యం, సాగు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటి ప్రయోజనాలను కూడా ప్రజా ప్రయోజనంగా నిర్వచించాలి (గుజరాతు వ్యవసాయ భూముల పరిమితి చట్టం 1961)**

**1. కర్ణాటక :**

**ఎ) కర్ణాటక రాష్ట్రంలోని భూసంస్కరణ చట్టం 1961, అధ్యాయం 5లోని సెక్షన్ 79 (ఎ) వ్యవసాయ భూముల బదిలీలపైన, భూకమతాలను కలిగి వుండటంపైన విధించిన కొన్ని నియంత్రణలు**

★ ఈ చట్టంలోని సెక్షన్ 79 (ఎ), సబ్ సెక్షన్(1) ప్రకారం ఎవరైనా వ్యక్తి లేదా ఉమ్మడి కుటుంబానికి సంవత్సరానికి 2 లక్షలకు పైబడి వ్యవసాయేతర ఆదాయం వుంటే అట్టివారు వ్యవసాయ భూములను కొనకూడదు.

★ సబ్ సెక్షన్ (3) ప్రకారం, వంశపారంపర్యం లేదా వారసత్వంగా వస్తే తప్ప పైన చెప్పిన నిబంధనలకు విరుద్ధంగా భూమిని పొందితే అట్టి బదిలీ చెల్లదు.

★ సబ్ సెక్షన్ (4)ను అనుసరించి సెక్షన్ (1) కు విరుద్ధం భూమిని పొందిన లేదా వంశపారంపర్యం లేదా వారసత్వం క్రింద భూమిని పొందిన సందర్భంలో, భూమి లభించిన 90 రోజులలో ఈ క్రింది సమాచారాన్ని తాశీల్దారుకు అందజేయాలి.

1) భూమికి సంబంధించిన వివరాలు

2) అతను / ఆమె లేదా వారి కుటుంబ సభ్యుల సంవత్సర ఆదాయం

3) చట్టంలో నిర్దేశించిన ఇతర వివరాలు

★ సబ్ సెక్షన్ (5)ను అనుసరించి డిప్యూటీ కమీషనరు, సంబంధిత తాశీల్దారు నుండి నివేదికను అందుకొన్న తరువాత ఒక ప్రకటన ద్వారా ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లుగా ప్రకటించవచ్చును.

★ సెక్షన్ (6)ను అనుసరించి వారసత్వం లేదా వంశపారంపర్యంగా భూమి లభించిన సందర్భంలో సెక్షన్ 72లో చెప్పిన విధంగా కొంత నగదును ప్రభుత్వానికి చెల్లించాలి. వారసత్వం ద్వారా గాకుండా వేరేవిధంగా భూమిని పొందితే అటువంటి వారు నగదు చెల్లించనవసరం లేదు.

**ఈ చట్టంలోని సెక్షన్ 79 ఎ, సబ్ సెక్షన్(1) ప్రకారం ఎవరైనా వ్యక్తి లేదా ఉమ్మడి కుటుంబం సంవత్సరానికి 2 లక్షలకు పైబడి వ్యవసాయేతర ఆదాయం వుంటే అట్టివారు వ్యవసాయ భూములను కొనకూడదు. సబ్ సెక్షన్ (3) ప్రకారం, వంశపారంపర్యం లేదా వారసత్వంగా వస్తే తప్ప పైన చెప్పిన నిబంధనలకు విరుద్ధంగా భూమిని పొందితే అట్టి బదిలీ చెల్లదు.**

**బి) సెక్షన్ 79 (బి) కొంతమంది వ్యవసాయ భూములు కలిగి వుండటాన్ని నిషేధించింది :**



★ సబ్ సెక్షన్ (1) ప్రకారం (ఎ) వ్యక్తిగతంగా వ్యవసాయం చేసేవారు తప్పా ఇతర వ్యక్తులెవరూ వ్యవసాయ భూమిని కలిగి వుండరాదు. బి) సెక్షన్ 63, సబ్ సెక్షన్ (7)లో భూమిని కల్గివుండవచ్చని చెప్పబడిన సంస్థలు, ట్రస్టులు తప్పా ఇతర సంస్థలు (1) విద్య సంస్థలు, మత లేదా దాతృత్వ సంస్థలు, సొసైటీలు, ట్రస్టులు (2) కంపెనీలు, (3) ఉమ్మడి కుటుంబం గాకుండా, వ్యక్తులతో ఏర్పడిన సంస్థ (4) వ్యవసాయ సహకార సంస్థలు ఏవీ వ్యవసాయ భూములను కల్గి వుండకూడదు.

★ సెక్షన్ 79 (ఎ), సబ్ సెక్షన్ (4) లాగానే సెక్షన్ (2) ప్రకారం సవరణ చట్టం అమలులోకి రావడానికి ముందే వ్యవసాయ భూములు కలిగివున్నవారు, సంస్థలు, సంఘాలు, ట్రస్టులు, కంపెనీలు, సహకార సంఘాలు, కంపెనీలు లేదా చట్టం అమలులోకి వచ్చిన తరువాత భూములు పొందినవారందరూ తొంబై రోజులులోగా ఆ వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలి.

★ సెక్షన్ (3) ప్రకారం, తాశీల్దారు నుండి నివేదిక అందుకున్న డిప్యూటీ కమీషనరు ఒక ప్రకటన ద్వారా ఈ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూములుగా ప్రకటించవచ్చును.

★ సెక్షన్ (4) ద్వారా స్వాధీనం చేసుకొన్న ప్రభుత్వపరమైన భూములకు నష్టపరిహారాన్ని ఈక్రింది తెల్పిన విధంగా భూ యజమానికి చెల్లిస్తారు.

**నష్ట పరిహారం ఆ భూమి నుండి వచ్చే వార్షిక నికర ఆదాయం పై ఆధారపడి చెల్లించబడుతుంది.**

★ మొదటి 5000 రూ॥ల వార్షిక ఆదాయానికి - 15 రెట్లు

★ రెండవ 5000/-రూ॥ల వార్షిక ఆదాయానికి - 12 రెట్లు

★ మూడవ 5000 రూ॥ల వార్షిక ఆదాయానికి - 10 రెట్లు

★ 'డి' క్లాసు భూములకైతే - సంవత్సర నికర ఆదాయంపై 20 రెట్లు

★ బావులు, ఇతర నిర్మాణాలకు కూడా నష్టపరిహారం చెల్లిస్తారు, అయితే అట్టి నష్టపరిహారం 2 లక్షలకు మించకూడదు.

**సి) సెక్షన్ 79(సి) ప్రకారం నిర్ధేశిత సమయంలోగా డిక్లరేషన్ ఇవ్వని వారిపై జరిమానా విధించవచ్చును.**

**డి) సెక్షన్ 90 ప్రకారం వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు బదిలీ చేయడం (అమ్మకం, కానుక, మార్పిడి, కౌలు, తనఖా, తనఖాదారుకు బదిలీ) చెల్లదు.**

★ సబ్ సెక్షన్ (1) (ఎ) భూమిని ఎవరికి బదిలీ చేయకూడదో చెపుతుంది. వారు :

1) వ్యవసాయం చేయని వ్యక్తికి, లేదా

2) సెక్షన్ 63 లేదా 64లో చెప్పిన భూమి కంటే ఎక్కువ భూమిని కలిగివున్న వ్యవసాయదారుడైనా లేదా కౌలుదారుడైనా లేదా

3) వ్యవసాయ కార్మికుడు కాని వ్యక్తికి, లేదా

4) సెక్షన్ 79ఎ లేక 79బి ల ప్రకారం భూమిని కలిగివుండేందుకు



**సెక్షన్ (6) అనుసరించి వారసత్వం లేదా వంశపారంపర్యంగా భూమి లభించిన సందర్భంలో సెక్షన్ 72లో చెప్పిన విధంగా కొంత నగదును ప్రభుత్వానికి చెల్లించాలి. వారసత్వం ద్వారా గాకుండా వేరేగా భూమిని పొందితే అటువంటి వారు నగదు చెల్లించనవసరం లేదు.**

**సబ్ సెక్షన్ (1) ప్రకారం (ఎ) వ్యక్తిగతంగా వ్యవసాయం చేసేవారు తప్పా ఇతర వ్యక్తులెవరూ, వ్యవసాయ భూమిని కలిగి వుండరాదు. బి) సెక్షన్ 63 సబ్ సెక్షన్ (7)లో భూమిని కల్గివుండవచ్చని చెప్పబడిన సంస్థలు, ట్రస్టులు తప్పా ఇతర సంస్థలు (1) విద్య సంస్థలు, మత లేదా దాతృత్వ సంస్థలు, సొసైటీలు, ట్రస్టులు (2) కంపెనీలు, (3) ఉమ్మడి కుటుంబం గాకుండా, వ్యక్తులతో ఏర్పడిన సంస్థ (4) వ్యవసాయ సహకార సంస్థలు వంటివి ఏవీ వ్యవసాయ భూములను కల్గి వుండకూడదు.**

**ఊరంతా తిరిగొచ్చి మూలన నిలబడ్డది (చేతి కర్ర)**

అర్హులుకారని నిర్ధారించబడిన వ్యక్తికి

వీటితోబాటు ఎవరైనా ఒక వ్యక్తి కొత్తగా భూమిని కొనుగోలు చేయాలంటే, అట్టి వ్యక్తి కర్ణాటక రాష్ట్రంలో అప్పటికే కొంత వ్యవసాయ భూమిని కల్గివుండాలి.

**ఇ) అధ్యాయం - 4 : సాగు చేయకుండా వదిలేసిన భూముల సాగుకోసం ఆదేశాలు**

★ సెక్షన్ 84ను అనుసరించి, సరైన కారణం లేకుండా వరుసగా రెండు సంవత్సరాలపాటు భూమిని సాగుచేయకపోతే అసిస్టెంట్ కమీషనరు ఆ భూ యజమానికి నోటీసునిచ్చి, ఒక సంవత్సరంలోగా ఆ భూమిని సాగులోకి తీసుకురావాలని అతన్ని ఆదేశించవచ్చును.

★ సాగులోకి తెమ్మని నోటీసు ఇచ్చిన సంవత్సరం తరువాత కూడా ఆ భూయజమాని ఆ భూమిని సాగులోకి తేకపోతే, సరైన లీజుదారు ఎవరికైనా ఆ భూమిని 5 సంవత్సరాల కాలపరిమితి మించకుండా సాగుకు అప్పగించవచ్చును.

**2. మహారాష్ట్ర : బొంబాయి కౌలుదారీ వ్యవసాయ భూమి చట్టం 1948.**

ఎ) సెక్షన్ 63 వ్యవసాయం చేయని వారికి వ్యవసాయ భూముల బదిలీని నిషేధిస్తుంది.

వ్యవసాయం చేయని వ్యక్తికి అమ్మకం, కానుక, మార్పిడి, కౌలు మొదలైన పద్ధతులలో చేసే భూ బదిలీ చెల్లదు. అయితే ఈ క్రింది షరతులకు లోబడి ఆ జిల్లా కలెక్టరు బదిలీకి అనుమతించవచ్చును.

1) హేతుబద్ధమైన కారణాలతో వ్యవసాయేతర అవసరాలకు ఒక వ్యక్తికి భూమి కావలసి వచ్చినప్పుడు

2) పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు, విద్యా ఛారిటబుల్ సంస్థలకు భూమి అవసరమైనప్పుడు

3) తనఖా పట్టిన వ్యక్తి, ఆ తనఖా భూమిని తానే స్వయంగా సాగు చేసుకోవాలని భావించినపుడు

4) సహకార సంఘానికి భూమి అవసరమైనప్పుడు

5) ఒక వ్యక్తి వ్యవసాయదారు కానప్పటికీ, తాను స్వయంగా వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించేందుకు ముందుకు వచ్చిన సందర్భంలో అతనికి / ఆమెకి వ్యవసాయం చేయగలిగే సామర్థ్యం వుందని కలెక్టరు భావించి, అందుకు అనుమతి పత్రాన్ని మంజూరు చేసినప్పుడు

6) భూమి శిస్తు బకాయి వసూలు కోసం లేదా ఒక సివిల్ కోర్టు ఇచ్చిన డిక్రీ క్రింద భూమిని అమ్మకానికి పెట్టినప్పుడు



(చివరి భాగం వచ్చే సంచికలో...)

**సి. హెచ్. రవికుమార్,** హైదరాబాదు

**సెక్షన్ 84 అనుసరించి, సరైన కారణం లేకుండా వరుసగా రెండు సంవత్సరాలపాటు భూమిని సాగుచేయకపోతే అసిస్టెంట్ కమీషనరు ఆ భూ యజమానికి నోటీసు ఇచ్చి, ఒక సంవత్సరంలోగా ఆ భూమిని సాగులోకి తీసుకురావాలని ఆదేశించవచ్చును.**





# ‘పెసా’ పై శిక్షణా నివేదిక

పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం, (PESA) 1996ను అదే సంవత్సరం భారత పార్లమెంట్ ఆమోదించింది. ఒక సంవత్సరం తరువాత 1997లో మన రాష్ట్ర ప్రభుత్వం, అంటే రాష్ట్ర పెసా చట్టాన్ని తీసుకురాగా 1998 నుండి అది అమలులోకి వచ్చింది. దీనికి గల నేపధ్యం ఏమిటో? అసలు ఈ చట్టాన్ని ఎందుకు తెచ్చారో ముందుగా మనం తెలుసుకోవాలి.

“పరిచయ్” శిక్షణా కార్యక్రమంలో భాగంగా గిరిజన సేవా సంఘం శ్రీకాకుళం జిల్లా, సీతంపేట మండలం, తిటుకుపాయి పంచాయితీ మానాపురం గ్రామంలో పంచాయితీ రాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం (PESA) పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో సీతంపేట మండలంలోని 16 షెడ్యూల్డ్ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ యువతీ, యువకులు పాల్గొన్నారు. ఆగస్టు 13, 14 తేదీలలో జరిగిన ఈ రెండు రోజుల శిక్షణలోని ముఖ్యాంశాలను వివరించడమే ప్రస్తుత నివేదిక లక్ష్యం.

ముందుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆరిక కృష్ణారావు సభ్యులందరికి స్వాగతం పలికారు. మండలంలోని 16 గ్రామ పంచాయితీలలో, పంచాయితీకి ఇద్దరు చొప్పున “పెసా” మొబిలైజర్స్” పేరుతో కొంతమంది కార్యకర్తలను స్థానిక మండల అభివృద్ధి అధికారి గతంలో ఎప్పుడో నియమించినప్పటికీ, వారికి పెసా చట్టంపై ఎలాంటి అవగాహనను కల్పించలేదని, వారి బాధ్యతలు ఏమిటనేది ఇంత వరకు వివరించలేదని, అందుకే గిరిజన సేవా సంఘం పరిచయ్ శిక్షణా కార్యక్రమం ద్వారా వారికి ‘పెసా’పై రెండు రోజుల శిక్షణను ఏర్పాటు చేసిందని అన్నారు. తరువాత పరిచయ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటరు కాంతారావు శిక్షణ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. రెండు రోజుల శిక్షణను పి.ఎస్. అజయ్‌కుమార్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రస్తావనకు వచ్చిన ముఖ్యమైన అంశాలను ఈ నివేదికలో తెలుసుకుందాం.

**పెసా (PESA) నేపథ్యం :** పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం, (PESA) 1996ను అదే సంవత్సరం భారత పార్లమెంట్ ఆమోదించింది. ఒక సంవత్సరం తరువాత 1997లో మన రాష్ట్ర ప్రభుత్వం, అంటే రాష్ట్ర పెసా చట్టాన్ని తీసుకురాగా 1998 నుండి అది అమలులోకి వచ్చింది. దీనికి గల నేపథ్యం ఏమిటో? అసలు ఈ చట్టాన్ని ఎందుకు తెచ్చారో ముందుగా మనం తెలుసుకోవాలి.

**పంచాయితీ-పంచాయితీరాజ్ :** సాధారణంగా మనకందరికీ పంచాయితీ అంటే ఏమిటో తెలుసు, అయితే “పంచాయితీ రాజ్” అంటే ఏమిటో తెలుసుకోవాలి. పంచాయితీ రాజ్ అన్నది మూడంచల వ్యవస్థ, అవేమిటో చూద్దాం.

**చక్కగా కూకోరా చాకలి నాయుడా! అంటే విన్నావటోయ్! ఈడిగ నాయుడా, మంగలి నాయుడి సరసం అన్నాడట!**

| |
|---|
| గ్రామ పంచాయితీ |
| మండల పంచాయితీ |
| జిల్లా పంచాయితీ |

మన రాష్ట్రంలో మండల పంచాయితీలను “మండల ప్రజా పరిషత్తు” అని, జిల్లా పంచాయితీలను “జిల్లా ప్రజా పరిషత్తని” పిలుస్తున్నారు. ఈ పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు వెనుక చాలా చరిత్రే వుంది. ఆ వివరాలలోకి మనం లోతుగా పోకుండా కొన్ని ముఖ్యమైన అంశాలను ఇక్కడ ప్రస్తావించుకొందాం!

73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ బద్ధత కల్పించాలనుకున్నప్పుడు ఆదివాసీ ప్రాంతాలకు ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న ప్రశ్న ముందుకు వచ్చింది. దేశం అంతటికీ వర్తించే పంచాయితీరాజ్ చట్టంలో షెడ్యూల్డ్ (ఆదివాసీ) ప్రాంతాలకు వచ్చేసరికి కొన్ని మార్పులు చేయవలసి వచ్చింది. అందుకే పంచాయితీ రాజ్ చట్టానికి పొడిగింపుగా పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం (PESA) తీసుకురాబడింది. ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులు, రాజ్యాంగబద్ధమైన రక్షణలు, వారి ఆచారాలు, సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని ఈ ‘పెసా’ను రూపొందించారు.

పంచాయితీరాజ్ చట్టం, 1994లో వస్తే, ‘పెసా’చట్టం 1996లో వచ్చింది. ఇది మన రాష్ట్రంలో 1998 నుండి అమలులోకి వచ్చింది. పెసా (PESA) ప్రకారం పంచాయితీ రాజ్ వ్యవస్థ ఆదివాసీ ప్రాంతాలలో క్రింది విధంగా వుంటుంది.

| మైదాన ప్రాంతాల పంచాయితీ రాజ్ | ఏజెన్సీ ప్రాంతాల పంచాయితీ రాజ్ |
|---|---|
| ↓ | ↓ |
| గ్రామ పంచాయితీ | గ్రామ సభ, గ్రామ పంచాయితీ |
| మండల పంచాయితీ | మండల పంచాయితీ |
| జిల్లా పంచాయితీ | జిల్లా పంచాయితీ |

గ్రామ పంచాయితీ వ్యవస్థలో “గ్రామ సభ” అనే అంశాన్ని మనం ‘పెసా’లో చూడవచ్చు. నిజానికి మైదాన ప్రాంత పంచాయితీలో కూడా గ్రామ సభ వుంది. అయితే అది పంచాయితీ మొత్తానికి కలిపి వుంటుంది. అయినా ఆ గ్రామ సభకు, షెడ్యూల్డ్ ప్రాంతాలలో అనగా పెసా గ్రామ సభకు మౌళికమైన తేడా వుంది.

**ఆదివాసీ గ్రామసభలు :** ఒక గ్రామ సభను ఒక గ్రామానికి ఏర్పాటు చేసుకోవాలి. అయితే మనం సాధారణంగా ఒక ఆవాసాన్ని (అనగా ఇళ్లు / గృహాలు నిర్మించుకున్న ప్రాంతం) గ్రామం, పల్లె, గూడెం వగైరా పేర్లతో పిలుస్తుంటాము. పెసా చట్టం ఏమి చెపుతుందంటే ఒకే రకమైన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, తగవులను పరిష్కరించుకునే పద్ధతులు గల ఒక గ్రామం లేదా కొన్ని గ్రామాల సముదాయాన్ని ఒక గ్రామంగా గుర్తించి, దానికి ఒక గ్రామ సభను ఏర్పాటు చేసుకోవాలని చెబుతోంది.

**ఎవరు నిర్ణయిస్తారు!**



ముందు ప్రస్తావించుకున్నట్లుగా ఒక గ్రామాన్ని ఎవరు నిర్ణయిస్తారు?

**దేశం అంతటికీ వర్తించే పంచాయితీరాజ్ చట్టంలో షెడ్యూల్డ్ (ఆదివాసీ) ప్రాంతాలకు వచ్చేసరికి కొన్ని మార్పులు చేయవలసి వచ్చింది. అందుకే పంచాయితీ రాజ్ చట్టానికి పొడిగింపుగా పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం (PESA) తీసుకురాబడింది. ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులు, రాజ్యాంగబద్ధమైన రక్షణలు, వారి ఆచారాలు, సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని ఈ ‘పెసా’ను రూపొందించారు.**

**మనం సాధారణంగా ఒక ఆవాసాన్ని (అనగా ఇళ్లు / గృహాలు నిర్మించుకున్న ప్రాంతం) గ్రామం, పల్లె, గూడెం వగైరా పేర్లతో పిలుస్తుంటాము. పెసా చట్టం ఏమి చెపుతుందంటే ఒకే రకమైన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, తగవులను పరిష్కరించుకునే పద్ధతులు గల ఒక గ్రామం లేదా కొన్ని గ్రామాల సముదాయాన్ని ఒక గ్రామంగా గుర్తించి, దానికి ఒక గ్రామ సభను ఏర్పాటు చేసుకోవాలని చెబుతోంది.**

గ్రామ సభను ఎవరు ఏర్పాటు చేయాలి? మన రాష్ట్రంలో 1998లో 'పెసా' చట్టం అమలులోకి వచ్చిందని చెప్పుకున్నాం. కాని 2011 వరకు ఆ చట్టానికి 'నియమాలు' రూపొందించబడలేదు. నిజానికి ఇది చాలా మందికి అర్థంకాదు. ఒక వైపున 1998లోనే చట్టం వచ్చిందని అంటున్నాం. మరోవైపు రూల్స్ (నియమాలు) 2011 సంవత్సరంలో మాత్రమే వచ్చాయని అంటున్నాం. అప్పుడు 1998-2011 మధ్య 'పెసా'చట్టం అమలైనట్లా అవ్వనట్లా?



ఏదైనా ఒక చట్టం అమలు కావాలంటే, దాన్ని ఎలా అమలు చేయాలో, ఎవరు అమలు చేయాలో నిర్దేశించేవి నియమాలు లేదా రూల్స్. రూల్స్ లేకపోతే అది డ్రైవరు లేని ఇంజన్ వంటిది. అందుచేత ఈ 13 సంవత్సరాల కాలంలో (1998-2011 మధ్య) ఏజన్సీ ప్రాంతాల్లో 'పెసా' అమలు కాలేదని చెప్పుకోవాలి. 'పెసా' నిర్వచనం ప్రకారం గ్రామాలను గుర్తించాలి, వాటికి గ్రామ సభలను ఏర్పాటు చేయాలి. ఆ గ్రామ సభలకు 'పెసా' చట్టంలో చెప్పిన అధికారాలను అప్పగించాలి. 2011 వరకు ఇది జరగలేదు. అందుచేత ఏజెన్సీ ప్రాంతాలలో పంచాయితీలు ఉండడమైతే వున్నాయిగానీ, నిజమైన అర్థంతో వాటికి గ్రామ సభలు లేవు. మైదాన ప్రాంతాలలాగే ఇక్కడ కూడా పంచాయితీ అంతటికి కలిపి గ్రామ సభలను నడిపేసారు. పంచాయితీ అంతటికీ కలిపి అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేసారు. నిజానికి ఇది 'పెసా' స్ఫూర్తికి విరుద్ధం.

2011లో వచ్చిన నియమాల ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ కమీషనరు జిల్లా కలెక్టరు సూచన మేరకు గ్రామ సభలను ప్రకటిస్తారు. ఆ తరువాత ప్రభుత్వం మొదటి గ్రామ సభను నిర్వహించి, ఆ గ్రామ సభకు ఉపాధ్యక్షుడు, కార్యదర్శుల ఎన్నికను నిర్వహిస్తుంది. ఇక్కడ ప్రభుత్వం అంటే తాశీల్దారు కంటే తక్కువ హోదా కాని అధికారి అని అర్థం. అయితే 2011లో రూల్స్ (నియమాలు) వచ్చినా కూడా 2013కు గానీ గ్రామ సభలు ఏర్పాటు కాలేదు. విశాఖ జిల్లాలోనైతే 2014లో ఏర్పాటు చేసారు. ఇప్పుడు మనం ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే జరిగిన ఘటనలు ఈ విధంగా వున్నాయి.

**2011లో వచ్చిన నియమాల ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ కమీషనరు జిల్లా కలెక్టరు సూచన మేరకు గ్రామ సభలను ప్రకటిస్తారు. ఆ తరువాత ప్రభుత్వం మొదటి గ్రామ సభను నిర్వహించి, ఆ గ్రామ సభకు ఉపాధ్యక్షుడు, కార్యదర్శుల ఎన్నికను నిర్వహిస్తుంది. ఇక్కడ ప్రభుత్వం అంటే తాశీల్దారు కంటే తక్కువ హోదా కాని అధికారి అని అర్థం. అయితే 2011లో రూల్స్ (నియమాలు) వచ్చినా కూడా 2013కు గానీ గ్రామ సభలు ఏర్పాటు కాలేదు. విశాఖ జిల్లాలోనైతే 2014లో ఏర్పాటు చేసారు.**

1. పంచాయితీ రాజ్ కేంద్ర చట్టం - 1994
2. పంచాయితీరాజ్ రాష్ట్ర చట్టం - 1995
3. కేంద్ర పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం - 1996
4. రాష్ట్ర పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం - 1998
5. పెసా చట్టానికి నియమాలు - 2011
6. గ్రామ సభల ఏర్పాటు - 2013, 2014

పైన ఇచ్చిన వివిధ సంఘటనల కాలగతిని కనుక ఒకసారి పరిశీలిస్తే, పాలకులకు ఆదివాసీలపై ఎంతటి నిర్లక్ష్య ధోరణి వుందో ఇట్టే తెలుస్తుంది.

**పంచాయితీ - గ్రామ సభలు :** మన రాష్ట్రంలోని షెడ్యూల్డ్ ప్రాంతాల పంచాయితీలలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమీషనరు గ్రామ సభలను ప్రకటించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలను వారి వారి గ్రామ పంచాయితీలలో ఏర్పాటయిన గ్రామ సభల వివరాలను తెల్పమని కోరగా వారు ఈ క్రింది విధంగా చెప్పారు.



**ఎండ, వాన లందు అలసిపోదు, ముసుగు వేసుకొని వుండు బొమ్మకాదు (గొడుగు)**

| మండలం | గ్రామ పంచాయితీ | ఆవాస గ్రామాలు | గ్రామ సభలు |
|---|---|---|---|
| సీతంపేట | 1. పుబ్బాడ | 10 | 4 |
| | 2. పెద పొల్ల | 16 | 4 |
| | 3. కిల్లాడ | 14 | 4 |
| | 4. దోనుబాయి | 9 | 4 |
| | 5. దారపాడు | 18 | 6 |
| | 6. పెదరామ | 34 | 8 |
| | 7. మాడ | 14 | 3 |
| | 8. కుసిమి | 28 | 7 |
| | 9. గొయిది | 24 | 5 |



గ్రామ సభలను ఏర్పాటు చేయాలంటే ముందుగా గ్రామాలను గుర్తించాలి. గ్రామం అంటే 'పెసా' నిర్వచనం ప్రకారం ఏమిటో ముందు చెప్పుకున్నాం. పై పట్టికను చూసి మనం ఏమి అనుకోవచ్చు? ఒక ఉదాహరణకు పట్టికలోని మొదటి పంచాయితీ పుబ్బాడను చూద్దాం. అందులో 10 ఆవాస గ్రామాలు వున్నాయి. ఇవి 4 గ్రామ సభల క్రిందకు వచ్చాయి. పెదరామ పంచాయితీలోని 34 ఆవాసాలు 8 గ్రామ సభలు, కుసిమిలోని 28 గ్రామాలు 7 గ్రామ సభల క్రిందికి వచ్చాయి.

మరి 'పెసా' నిర్వచనం ప్రకారం ఒక గ్రామసభ పరిధిలోకి వచ్చిన ఆవాస గ్రామాలలోని ఆదివాసీ ప్రజలంతా "ఒకే రకమైన ఆచారాలు, సాంప్రదాయాలు" కల్గి వున్నారా? అసలు ఈ గ్రామ సభలకు ఆయా ఆవాసాలను కేటాయించిన సంగతి వారికి తెలుసా? అన్నిటికన్నా ముఖ్యమైనది వీటిని ప్రకటించే ముందు అసలు ఆ గ్రామాల ఆదివాసీలను ఎవరైనా సంప్రదించారా? వారికి వివరించారా? వారి అంగీకారాన్ని తీసుకున్నారా ? అంటే అనేక గ్రామ సభలు ఆ ప్రజలను సంప్రదించకుండానే పంచాయితీ స్థాయి అధికారులు ఏకపక్షంగా నిర్ణయించేసారు. ఇది భవిష్యత్తులో పలు సమస్యలను సృష్టిస్తుంది. దీనిని సరిచేయ వలసిన అవసరం వుంది.

**గ్రామ సభలు - సభ్యులు - ఎన్నికలు :** ఒక గ్రామ సభ పరిధిలో వుండే ఓటర్లందరూ ఆ గ్రామ సభ సభ్యులే. గ్రామ సభకు అధ్యక్షుడుగా ఆ గ్రామ పంచాయితీ సర్పంచ్ అంటే ఆ గ్రామ పంచాయితీలో ఎన్ని గ్రామ సభలు వున్నాయో వాటన్నిటికీ అతను / ఆమె అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. గ్రామ సభ ఉపాధ్యక్షుడు, కార్యదర్శులను గ్రామసభ సభ్యులు చేతులు ఎత్తడం ద్వారా ఎన్నుకుంటారు. వారి పదవీ కాలం 5 సంవత్సరాలు వుంటుంది. పెసా చట్టం అమలయ్యే మన ఏజెన్సీ ప్రాంతాల్లో పంచాయితీ రాజ్ వ్యవస్థ ఈవిధంగా వుంది.

**'పెసా' పంచాయితీ రాజ్**

**గ్రామ సభ**
- అధ్యక్షులు
- ఉపాధ్యక్షులు
- కార్యదర్శి

**మండల ప్రజా పరిషత్తు**
- మండల అధ్యక్షులు
- ఎం.పి.టి.సి.

**జిల్లా ప్రజా పరిషత్తు**
- జిల్లా పరిషత్తు చైర్మన్
- జెడ్.పి.టి.సి.

గ్రామ సభ సమావేశాలను ఎన్ని సార్లైనా జరుపుకోవచ్చును. అయితే ఏప్రిల్ 14, అక్టోబర్ 3వ తేదీలలో మాత్రం, అంటే సంవత్సరానికి రెండు సార్లు మాత్రం తప్పనిసరిగా జరపాలని నియమాలు చెపుతున్నాయి. 2015 ఏప్రిల్ 14న ఎక్కడా గ్రామ సభలను నిర్వహించినట్లు లేదు. అనేక చోట్ల ప్రభుత్వం నిర్వహించిన మొదటి గ్రామసభ తరువాత అసలు రెండవ గ్రామ సభ ఇంతవరకూ జరగనే లేదు.

**బిడ్డిక రాజేష్,** గిరిజన సేవాసంఘం
మానాపురం, శ్రీకాకుళం జిల్లా




## ఆదివాసీలు - రాజ్యాంగం - చట్టాలు

విశాఖ జిల్లాలో ఆదిమ ఆదివాసీలు (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూపు) ఎక్కువ మంది ఉన్నారు. సీలేరు విద్యుత్ కేంద్రం ఈ జిల్లాలో ఉన్నప్పటికీ చాలా గ్రామాలకు కరెంటు సౌకర్యం లేదు. రహదారులు లేవు. సుదూర గ్రామాలకు వైద్య సదుపాయం లేదు. పాడేరు, చింతపల్లి, అరకు ప్రాంతాలలో మాత్రమే ప్రధాన ఆసుపత్రులు ఉన్నాయి. మిగతా ప్రాంతాలలో పి.హెచ్.సిలు ఉన్నా, వైద్య సదుపాయం అంతంత మాత్రంగానే ఉంది. ఏజెన్సీలో వంద పడకల ఆసుపత్రిలేదు. ఉన్న ఆసుపత్రిలో కూడ అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో లేవు. చాలామంది గిరిజనులు పౌష్టికాహారం లేక రోగాల బారిన పడి మరణిస్తున్నారు

రాష్ట్రంలో తెలంగాణా తరువాత ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం బాగా వెనుకబడి ఉన్నాయి. ఉత్తరాంధ్రా మొత్తం 23వేల 304 చ॥కి॥మీ॥ వైశాల్యం 2011 లెక్కల ప్రకారం మొత్తం 93 లక్షల 38 వేల 147 మంది జనాభాను కలిగివుంది. వీరిలో పురుషులు 46 లక్షల 20 వేల 170 మంది, స్త్రీలు 46 లక్షల 96 వేల 052 మంది ఉన్నారు. ఉత్తరాంధ్రాలో గిరిజనులు 10 లక్షల 20 వేల 174 మంది, దళితులు 8 లక్షల 32 వేల 878 మంది ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం గిరిజనులు 59 లక్షల 18 వేల 073 మంది, ఖమ్మం జిల్లా తరువాత విశాఖ జిల్లాలోనే గిరిజనులు ఎక్కువగా ఉన్నారు. విశాఖ జిల్లాలో 11 మండలాల్లో 6 లక్షల 18 వేల 500 మంది గిరిజనులు ఉండగా, శ్రీకాకుళంలో 1 లక్షా 66వేల 118 మంది విజయనగరంలో 2 లక్షల 35 వేల 556 మంది గిరిజనులు ఉన్నారు. విశాఖ జిల్లాలో ఆదిమ ఆదివాసీలు (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూపు) ఎక్కువ మంది ఉన్నారు. సీలేరు విద్యుత్ కేంద్రం ఈ జిల్లాలో ఉన్నప్పటికీ చాలా గ్రామాలకు కరెంటు సౌకర్యం లేదు. రహదారులు లేవు. సుదూర గ్రామాలకు వైద్య సదుపాయం లేదు. పాడేరు, చింతపల్లి, అరకు ప్రాంతాలలో మాత్రమే ప్రధాన ఆసుపత్రులు ఉన్నాయి. మిగతా ప్రాంతాలలో పి.హెచ్.సిలు ఉన్నా, వైద్య సదుపాయం అంతంత మాత్రంగానే ఉంది. ఏజెన్సీలో వంద పడకల ఆసుపత్రిలేదు. ఉన్న ఆసుపత్రిలో కూడ అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో లేవు. చాలామంది గిరిజనులు పౌష్టికాహారం లేక రోగాల బారిన పడి మరణిస్తున్నారు. రక్షిత మంచినీటి పథకాలు, చెక్కు డ్యాంలు తగినన్ని అందుబాటులో లేవు. పదేళ్ళ క్రితం జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యుడు కె.ఆర్.వేణుగోపాల్ తన బృందంతో పర్యటించి వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని కోరుతూ ప్రభుత్వానికి అనేక సిఫారసులు చేశారు. అవి నేటికి అమలుకు నోచుకోలేదు. ప్రతీ ఏడాది పిల్లలతో సహా సుమారు 15 వందల మంది గిరిజనులు మరణిస్తున్నారు. భూమి హక్కుకు సంబంధించి 1/70 చట్టం ఉన్నప్పటికి వేలాది ఎకరాల భూమి గిరిజనేతరుల ఆధీనంలో ఉంది. భారీ భవంతులు, లాడ్జీలు తదితర ఆస్తులన్నీ గిరిజనేతరులవే. విశాఖ ఏజెన్సీలో 3 వేల 399 షెడ్యూల్డు గ్రామాలు ఉన్నాయి. నాన్-షెడ్యూల్ట్ గ్రామాలు 55 ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో 108 షెడ్యూల్డ్ గ్రామాలు, 16 పంచాయితీల్లో ఒక్క సీతమ్మపేట మండలంలో ఉన్నాయి.

ఘడియ పురుసత్తు లేదు, దమ్మిడీ సంపాదన లేదు.

ఇంకా 240 గ్రామాలు నాన్ షెడ్యూల్డు ప్రాంతంలో ఉన్నాయి. శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం 1968-71 వరకూ సాయుధంగా జరిగిన నేపథ్యంలో సుమారు 300 మంది అమరులైనారు. ఈ క్రమంలో 1/70 చట్టం వచ్చినప్పటికీ, ఆ చట్టం షెడ్యూల్ ప్రాంతాలలోనే విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, మెహబూబ్‌నగర్, అదిలాబాద్ జిల్లాల్లో మాత్రమే వర్తించింది.

1959 భూ బదలాయింపు చట్టంలోని సవరణల్లో భాగంగా 1/70 చట్టం వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసీలు భూమిని (షెడ్యూల్ ఏరియా) గిరిజనేతరులకు బదలాయించడం చెల్లదు. గిరిజనేతరుల ఆధీనంలో (1963 కంటే ముందు నుండీ ఉన్న వాటిని మినహాయించగా) ఉన్న స్తిరాస్థి గిరిజనుల నుంచి అక్రమంగా సంక్రమించిందేనని ఈ చట్టం భావిస్తుంది. అలా కాదని రుజువు చేసుకోవలసిన బాధ్యత గిరిజనేతరులదే. ఏజన్సీ ప్రాంతాలలో స్తిరాస్థిని గిరిజనులకు తప్ప వేరొకరికి అమ్మటానికి వీలులేదు. ఒకవేళ గిరిజనులు ఎవరైనా కొనడానికి సిద్ధంగా లేకపోతే, అట్టి స్తిరాస్థిని వారు ప్రభుత్వానికి అప్పగించాలి. ఈ విధంగా అప్పగించిన భూమికి ప్రభుత్వం విధిగా తగు నష్టపరిహారం చెల్లించాలి. ఇతర జిల్లాలలో కూడా గిరిజనులు ఉన్నప్పటికీ, షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించనందున వారికి ఇది వర్తించలేదు. అంతేగాక షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించిన జిల్లాలలో కూడ కొన్ని ఆదివాసీ గ్రామాలకు నాన్ షెడ్యూల్ గ్రామాల పేరుతో ఈ చట్టం వర్తించలేదు. పోరాటం జరిగిన శ్రీకాకుళం జిల్లాలో నాన్ షెడ్యూల్డ్ గ్రామాలు240, విజయనగరం జిల్లాలో 170 ఉన్నాయి. ఈ గ్రామాలలో 90 శాతం భూమి గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నది. నాన్ షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంగా రాజ్యాంగం గుర్తించాలని 1962లో దేబర్ కమీషన్ సూచించగా జిల్లాలో సర్వే జరిపించి, 805 నాన్ షెడ్యూల్ గ్రామాలను గుర్తించి, వీటిని షెడ్యూల్ గ్రామాలుగా పరిగణించుటకు చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ 1980లో ఇక్కడి నుండి కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక పంపబడింది. అయితే, దశాబ్దాలు గడిచినా దీనిపై సమాధానం లేదు. 1985లో మహారాష్ట్ర 1987లో రాజస్థాన్ రాష్ట్రాలు పంపిన నివేదికలు ఆమోదం పొందాయి. రాజకీయాల ప్రభావంతో 1977లో రాజ్యాంగానికి సవరణ తెచ్చి లంబాడాలను ఎస్.టిలు గుర్తిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీనివలన తెలంగాణా ప్రాంతం బాగా దెబ్బ తిన్నది. మహారాష్ట్రకు చెందిన ఇరుగు పొరుగు జిల్లాల వారు ఇక్కడకు వలస వచ్చి గిరిజనులుగా స్థిరపడ్డారు. దీనివలన ఆదిమ తెగకు చెందిన కొందరి భూములు ఆక్రమణకు గురి అయ్యాయి. నిజానికి లంబాడాలు అత్యధిక జనాభా కల్గిన ఒక అతిపెద్ద గిరిజన తెగ. ఇది చెంచు, కోయ, కోందు, కోలాం మొదలైన తెగల వారి ప్రయోజనాలకు నష్టం కల్గిస్తుంది.

రాజ్యాంగం 6వ షెడ్యూల్‌లో జిల్లా కౌన్సిల్ (మండళ్లు) కు ఇవ్వబడిన అధికారాలన్నీ 5వ షెడ్యూలు ప్రాంతాలకు కూడా వర్తింపచేయాలి. ఈ ప్రాంతాల్లో జిల్లా స్వయంప్రతిపత్తి మండళ్ళు (డిస్ట్రిక్ట్ అటానమస్ కౌన్సిల్స్) ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసికోవాలి. షెడ్యూల్ ఏరియాకాని మిగిలిన జిల్లాలలో 24,19,298 మంది గిరిజనులున్నారు. గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా సరిహద్దులో నల్లమల అటవీ ప్రాంతం వుంది. కాని అది షెడ్యూల్ ఏరియా కాదు. మహబూబ్‌నగర్ సరిహద్దు నల్లమల అటవీ ప్రాంతం మాత్రమే షెడ్యూల్ ఏరియా.



**కోనేరు రంగారావు కమిటి :** రాష్ట్రంలోని పేదలకు భూములను అందుబాటులోకి తెచ్చేందుకు చట్టాలు, నియమాలు పాలనా పద్ధతుల్లో

**1959 భూ బదలాయింపు చట్టంలోని సవరణల్లో భాగంగా 1/70 చట్టం వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసీలు భూమిని (షెడ్యూల్ ఏరియా) గిరిజనేతరులకు బదలాయించడం చెల్లదు. గిరిజనేతరుల ఆధీనంలో (1963 కంటే ముందు నుండీ ఉన్న వాటిని మినహాయించగా) ఉన్న స్తిరాస్థి గిరిజనుల నుంచి అక్రమంగా సంక్రమించిందేనని ఈ చట్టం భావిస్తుంది. అలా కాదని రుజువు చేసుకోవలసిన బాధ్యత గిరిజనేతరులదే.**

**రాజ్యాంగం 6వ షెడ్యూల్‌లో జిల్లా కౌన్సిల్ (మండళ్లు) కు ఇవ్వబడిన అధికారాలన్నీ 5వ షెడ్యూలు ప్రాంతాలకు కూడా వర్తింపచేయాలి. ఈ ప్రాంతాల్లో జిల్లా స్వయంప్రతిపత్తి మండళ్ళు (డిస్ట్రిక్ట్ అటానమస్ కౌన్సిల్స్) ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసికోవాలి. షెడ్యూల్ ఏరియా కాని మిగిలిన జిల్లాలలో 24,19,298 మంది గిరిజనులున్నారు. గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా సరిహద్దులో నల్లమల అటవీ ప్రాంతం వుంది. కాని అది షెడ్యూల్ ఏరియా కాదు.**

రావలసిన, తేవలసిన మార్పులను సూచించమని 2004లో రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీ వేసింది. అది పీపుల్స్‌వార్ పార్టీవారితో చర్చలు జరుపుతున్న కాలం. ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు భూ పోరాటం చేస్తున్న సందర్భం, అప్పటి మంత్రివర్గంలో పురపాలక శాఖా మంత్రి కోనేరు రంగారావు ఈ కమిటీకి అధ్యక్షత వహించడంతో అది కోనేరు రంగారావు కమిటీగా ప్రాచుర్యం పొందింది. రెండు సంవత్సరాల తరువాత 2007లో కమిటీ 104 సిఫారసులతో ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో 12 అధ్యాయాలు ఉన్నాయి. 104 సిఫారసులలో 41 సిఫారసులు ఆదివాసీల భూ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించినవే. భూములను పేదలకు అందుబాటులోకి తేవాలంటే అధికారుల్లో పేదల అనుకూల దృక్పథం ఏర్పడాలని కమిటీ భావించి అందుకో సిఫారసు చేసింది. 2007 సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెంబర్ 1049, 1176 ద్వారా 90 సిఫారసులను ఆమోదించినట్లు తెలిపింది. ఈ సిఫారసులు అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించుటకు 3 కమిటీలను, ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిని అదనపు కమీషనర్‌గా నియమించింది. 2009 నాటికి ఆమోదించిన సిఫారసులలో 65కు సంబంధించి జిల్లా కార్యాలయాలకు ఆదేశాలు వెళ్ళాయి. రాజధాని భూమి శిస్తు కమీషనర్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి వెళ్లిన 65 సిఫారసుల్లో ఎన్ని అమలుకు నోచుకున్నాయి. క్షేత్రస్థాయిలో వాటి ప్రభావం ఏమిటి అన్న ప్రశ్న పక్కన పెడితే, 2009 నుండి ఇప్పటివరకు అంటే ఈ ఐదేళ్ళలో ఎలాంటి ప్రగతి లేదు. మిగిలిపోయిన 25 సిఫారసులకు ఇంకా ఆదేశాలు వెళ్లాల్సి ఉంది. ఉండిపోయిన ఈ 25 సిఫారసుల్లో 10 ఆదివాసీల భూ సమస్యకు, 4 భూ వ్యాజ్యాలకు 3 భూసంస్కరణల చట్టం అమలుకు సంబంధించినవి కావడం ఇంకా బాధాకరమైన విషయం. ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ చట్టం తెచ్చినప్పటికీ దళిత, ఆదివాసీలకు సంబంధించిన భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వంనకు చిత్తశుద్ధి లేదు. గిరిజన జనాభా 50 శాతం దాటిన సబ్ ప్లాన్ గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో కలపాలనేది కోనేరు రంగారావు భూ కమీషన్ నివేదిక రికమండేషన్ (నెం. 9:17)

**రాజ్యాంగం :** భారత రాజ్యాంగం 22 భాగాలు, 12 షెడ్యూళ్ళు, 395 అధికరణలతో కూడికొని ఉన్నది. భారతదేశ జనాభాలో 8.2 శాతం ఉన్న గిరిజనుల కొరకు రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 5,6 షెడ్యూళ్ళను పొందుపరిచారు (ఆర్టికల్స్ 244 (1), 244 (2), 275 (1)). 6వ షెడ్యూల్ అస్సాం, మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాలకు చెందింది. మిగిలిన రాష్ట్రాలకు 5వ షెడ్యూల్ పొందుపరచబడింది. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడి 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన సంవత్సరం నుండే భారత రాష్ట్రపతి ఈ 'షెడ్యూల్ ఏరియా' ఆర్డర్‌ను ప్రకటించారు. ఈ ఆర్డర్‌లో మన ఉమ్మడి రాష్ట్రంలోని 9 జిల్లాలు అనగా మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, ఉభయ గోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో గల సుమారు 5,400 గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్ జాబితాలో అనగా షెడ్యూల్ ఏరియా ఆర్డర్‌లో చేర్చారు. దానిలో ఏ గ్రామాల పేర్లయితే లేవో ఆ గ్రామాలలో ఎక్కువమంది గిరిజనులే నివసిస్తున్నా అవి గిరిజన గ్రామాలుగా గుర్తింపు లేకుండా పోయాయి. షెడ్యూల్ ఏరియా జాబితాలో లేకపోతే ఆ గ్రామాలలోని గిరిజనులు ఎన్నో హక్కులు కోల్పోతారు. ముఖ్యంగా షెడ్యూల్ ఏరియాలకు రాజ్యాంగం ఇచ్చిన కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి. షెడ్యూల్ ఏరియాలపై గవర్నరు, రాష్ట్రపతులకు,



**రెండు సంవత్సరాల తరువాత 2007లో కమిటీ 104 సిఫారసులతో ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో 12 అధ్యాయాలు ఉన్నాయి. 104 సిఫారసులలో 41 సిఫారసులు ఆదివాసీల భూ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించినవే. భూములను పేదలకు అందుబాటులోకి తేవాలంటే అధికారుల్లో పేదల అనుకూల దృక్పథం ఏర్పడాలని కమిటీ భావించి అందుకో సిఫారసు చేసింది.**

**మన ఉమ్మడి రాష్ట్రంలోని 9 జిల్లాలు అనగా మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, ఉభయ గోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో గల సుమారు 5,400 గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్ జాబితాలో అనగా షెడ్యూల్ ఏరియా ఆర్డర్‌లో చేర్చారు. దానిలో ఏ గ్రామాల పేర్లయితే లేవో ఆ గ్రామాలలో ఎక్కువమంది గిరిజనులే నివసిస్తున్నా అవి గిరిజన గ్రామాలుగా గుర్తింపు లేకుండా పోయాయి. షెడ్యూల్ ఏరియా జాబితాలో లేకపోతే ఆ గ్రామాలలోని గిరిజనులు ఎన్నో హక్కులు కోల్పోతారు.**

**ఒక మాను, మానుకు పన్నెండు కళలు, కళకు ముప్పై ఆకులు (సంవత్సరం, నెల, రోజు)**

శాసనవ్యవస్థపై (అసెంబ్లీ, పార్లమెంట్) కొన్ని ప్రత్యేక అధికారాలు ఉంటాయి. వారి అనుమతి లేకుండా చట్టాలు చేసే అధికారం ఎవరికీ లేదు. ఈ ప్రాంతాలలో గ్రామ పంచాయితీ నుంచి పార్లమెంట్ సభ్యుల వరకు ఎన్నికయ్యే అన్ని పదవులు షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు మాత్రమే రిజర్వు చేయబడినాయి. షెడ్యూల్ ఏరియాలో గిరిజనుల భూముల అన్యాక్రాంత నిషేధచట్టం, వడ్డీ నియంత్రణ చట్టం వంటి సంక్షేమ రక్షణ చట్టాలు గిరిజనులకు ఉంటాయి. షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగ అవకాశాలు జి.ఓ. నెం. 3ని అనుసరించి గిరిజనులకే రిజర్వు చేయబడినాయి. షెడ్యూల్ ఏరియాకు వర్తించే పంచాయితీరాజ్ చట్టం గ్రామసభ పంచాయితీలకు విశేష అధికారాలు తెచ్చింది. షెడ్యూల్ ఏరియా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక నుంచి నిధులు విడుదల అవుతాయి. షెడ్యూల్ ఏరియాలో లేని గిరిజనులు వీటిని పొందలేక పోతున్నారు.

షెడ్యూల్ ఏరియాలో గిరిజనుల భూముల అన్యాక్రాంత నిషేధచట్టం, వడ్డీ నియంత్రణ చట్టం వంటి సంక్షేమ రక్షణ చట్టాలు గిరిజనులకు ఉంటాయి. షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగ అవకాశాలు జి.ఓ. నెం. 3ని అనుసరించి గిరిజనులకే రిజర్వు చేయబడినాయి. షెడ్యూల్ ఏరియాకు వర్తించే పంచాయితీరాజ్ చట్టం గ్రామసభ పంచాయితీలకు విశేష అధికారాలు తెచ్చింది. షెడ్యూల్ ఏరియా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక నుంచి నిధులు విడుదల అవుతాయి. షెడ్యూల్ ఏరియాలో లేని గిరిజనులు వీటిని పొందలేక పోతున్నారు.

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) నిధులతో ఇక్కడ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తారు. నాన్ షెడ్యూల్ గ్రామాలకు ఈ నిధులు అందవు. ఈ విధంగా రాజ్యాంగ రక్షణలు, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు, సంక్షేమ రక్షిత చట్టాలు, అభివృద్ధి నిధులు నాన్ షెడ్యూల్ గిరిజనులు కోల్పోతున్నారు.

**సబ్‌ప్లాన్ :** షెడ్యూల్ ఏరియా (ఏజెన్సీ లేదా గిరిజన ప్రాంతం) గా ప్రకటించని గిరిజన ప్రాంతాలను 'సబ్‌ప్లాన్ ఏరియా' లేదా 'మైదాన ప్రాంత' గిరిజనులు అనే రెండు పదాలు వాడుచున్నారు. అయితే ఇవి వాస్తవికతను ప్రతిబింబించకపోగా కొంత వరకు పొరపాటు అర్థాన్ని కలిగిస్తున్నాయని నా అభిప్రాయం. 5వ పంచవర్ష ప్రణాళిక (1974-79) అనుబంధంగా ట్రైబల్ సబ్‌ప్లాన్ స్ట్రాటజీ అనే ఉప ప్రణాళికను రూపొందించారు. ఉపప్రణాళిక (సబ్‌ప్లాన్) అమలయ్యే ప్రాంతాలను సబ్‌ప్లాన్ ఏరియా అన్నారు. ఈ విధంగా సబ్‌ప్లాన్ ఏరియా పదం ప్రచారంలోకి వచ్చింది. మరెందుచేతో ఐ.టి.డి.ఏ. వారు షెడ్యూల్‌కాని ప్రాంతాలకు సబ్‌ప్లాన్ ఏరియా అని పిలుస్తుండడంతో వారికి సహకారం అందించడం లేదు. మైదాన ప్రాంత గిరిజనులు అనగానే అడవులనుంచి దూరంగా మైదానాలకు వలస వచ్చిన వారనే భావనే కలుగుతుంది. నిజానికి కొన్ని షెడ్యూల్ ప్రాంతాలను గమనిస్తే ఉదాహరణ పశ్చిమగోదావరి జిల్లా జీలుగుపల్లి మండలంలో కొండలు, అడవులు వంటి వాతావరణం కనిపించదు. కానీ చాలా షెడ్యూల్‌కాని గిరిజన ప్రాంతాలు అరణ్యాలకు మధ్య ఉన్న గ్రామాలకు ఏమాత్రమూ తీసిపోవు. విశాఖజిల్లా రావికమతం మండలం కళ్యాణపులోవ, సలిసింగం గ్రామాలు ఇందుకు ఉదాహరణ. అందుచేత సబ్‌ప్లాన్ లేదా మైదాన గిరిజనులు అనడం కంటే షెడ్యూల్ కాని గిరిజనులు అనడమే మంచిది.

చాలా షెడ్యూల్‌కాని గిరిజన ప్రాంతాలు అరణ్యాలకు మధ్య ఉన్న గ్రామాలకు ఏమాత్రమూ తీసిపోవు. విశాఖజిల్లా రావికమతం మండలం కళ్యాణపులోవ, సలిసింగం గ్రామాలు ఇందుకు ఉదాహరణ. అందుచేత సబ్‌ప్లాన్ లేదా మైదాన గిరిజనులు అనడం కంటే షెడ్యూల్ కాని గిరిజనులు అనడమే మంచిది.

**పెసా చట్టం :** పంచాయితీరాజ్ షెడ్యూల్ ప్రాంత విస్తరణ చట్టం 1996 ఆదివాసీలకు స్వయం పరిపాలనాధికారం, ఉమ్మడి వనరులను కాపాడుకునే అధికారం గ్రామసభలకు ఉంటుందని స్పష్టం చేసింది. షెడ్యూల్డ్ ప్రాంతంలో గల భూమి, అడవి, నీరు, సహజవనరులపై పూర్తి అధికారం గ్రామ సభలకు ఉండాలని కేంద్ర ప్రభుత్వం నియమించిన దిలీప్ సింగ్ భూరియా కమిటీ సిఫారసు చేసింది. ఈ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో వనరులపై అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. స్థానిక పంచాయితీలకు, గ్రామ సభలకే ఉంటుంది. ఇప్పటికీ పంచాయితీలు, స్థానిక సభలు బ్లాంకెట్ తవ్వకాలను వ్యతిరేకిస్తున్నాయి. 5వ షెడ్యూల్ ప్రాంతంలో శాంతి, సుపరిపాలన కొరకు ఈ చట్టం గవర్నర్‌కు విస్తృత అధికారం కట్టబెట్టింది. అసెంబ్లీ, పార్లమెంట్ చేసిన చట్టాలను పక్కన పెట్టి ప్రత్యేక నియమాలను జారీ చేసే అధికారం రాష్ట్రపతికి, గవర్నర్‌కు కల్పించింది.



రాజ్యాంగంలో పేర్కొన్న ఉద్దేశ్యాలు, ఆదివాసీల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధికి ప్రాతిపదికగా ఉండాలని రాజ్యాంగకర్తల ఉద్దేశ్యం కావచ్చుని **1997**లో సమతా కేసులో జస్టీస్ రామస్వామి అభిప్రాయపడ్డారు. ఆదివాసీలకు లాభం కంటే నష్టం కలిగించే ఈ బాక్సైట్ తవ్వకాల నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది. పెసా చట్టాన్ని ఉల్లంఘించి గనుల తవ్వకాల కోసం ప్రభుత్వం బహుళజాతి కంపెనీలతో ఒప్పందం చేసుకుంది.

రాజ్యాంగంలో పేర్కొన్న ఉద్దేశ్యాలు, ఆదివాసీల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధికి ప్రాతిపదికగా ఉండాలని రాజ్యాంగకర్తల ఉద్దేశ్యం కావచ్చుని 1997లో సమతా కేసులో జస్టీస్ రామస్వామి అభిప్రాయపడ్డారు. ఆదివాసీలకు లాభం కంటే నష్టం కలిగించే ఈ బాక్సైట్ తవ్వకాల నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది. పెసా చట్టాన్ని ఉల్లంఘించి గనుల తవ్వకాల కోసం ప్రభుత్వం బహుళజాతి కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. భారతదేశ జనాభాలో 8.2 శాతం గిరిజనులు ఉన్నారు. సుమారు 700 గిరిజన తెగలు ఉన్నాయి. మన రాష్ట్రంలో 33 తెగలు ఉన్నాయి. ఆదివాసీల ఆవాస హక్కుల పరిరక్షణకు ఉద్దేశించబడిన అటవీ హక్కుల చట్టం, 2006 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలుజరుగుతున్న తీరును పరిశీలించేందుకు ఒక అంతర్జాతీయ నిర్ధారణ కమిటీ ఆరునెలల క్రితం ఈ ప్రాంతాలను పర్యటించింది. చట్టం అమలులో జరుగుతున్న అవకతవకలను ఆదివాసీలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను సమీక్షించి పరిష్కారం కొరకు తమ సిఫారసులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. గిరిజనుల సంక్షేమం కొరకని అనేక చట్టాలు, జీఓలు, సర్క్యులర్లు విడుదలయ్యాయి. గిరిజన సంక్షేమం, హక్కులను కాపాడాల్సిన బాధ్యత గవర్నర్, రాష్ట్రపతులదే అయినా వారు పట్టించుకోలేదు. కొన్ని రాష్ట్రాలు నేటికీ షెడ్యూల్ ఆర్డర్‌లో లేవు. మన గవర్నర్‌లు ఎవరూ షెడ్యూల్ ప్రాంతాలలో పర్యటించలేదు. పార్లమెంట్, అసెంబ్లీలు పట్టించుకోలేదు. ఏజెన్సీలో కొనసాగుతున్న ఉద్యమాలకు మూలాలు సామాజిక, జీవన, ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్నాయి. దీన్ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక అంశంగా గుర్తించి, ఆచరణ జరిగినపుడే గిరిజనుల జీవితాలు మెరుగుపడతాయి. (– ఆదివాసీల హక్కుల కొరకు నిరంతరంగా శ్రమించిన డాక్టర్ బి. జనార్ధనరావు స్మృతిలో...)



**తుంపాల శ్రీరామమూర్తి**

జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం

---

(పేజి నెం. 9 తరువాయి భాగం)

అభివృద్ధి కార్యక్రమాలన్నిటిలోనూ తగిన పురోభివృద్ధిని సాధించుటకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు ఎప్పటికప్పుడు తగు సలహాలను ఇవ్వడానికి, గిరిజన వ్యవహారాల్లో తగినంత అనుభవం, నైపుణ్యం కలిగిన వ్యక్తులతో ఒక గిరిజన సలహా మండలి (ట్రైబల్ అడ్వైజరీబాడీ)ని తెలంగాణా ప్రభుత్వం ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి.

పంచాయితీల ఏర్పాటుకు బదులుగా స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలో ఒక గ్రామానికి ప్రాధమిక విభాగంగా ఒక గ్రామసభను ఏర్పాటు చేయాలి. కానీ, అది జరగడం లేదు. ఎల్.టి.ఆర్. అమలు విషయానికి వస్తే, ప్రస్తుత ప్రభుత్వమైన టి.ఆర్.ఎస్. పార్టీ గత కాలపు ప్రభుత్వాలతో పోలిస్తే వాగాడంబరమే తప్పా, అంతకుమించి ప్రత్యేకంగా సాధించినది ఏమీ లేదు.

**సిఫార్సులు :**

గిరిజనులకు సంబంధించిన పాలనావిధానాలు, చట్టపరమైన అంశాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలన్నిటిలోనూ తగిన పురోభివృద్ధిని సాధించుటకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు ఎప్పటికప్పుడు తగు సలహాలను ఇవ్వడానికి, గిరిజన వ్యవహారాల్లో తగినంత అనుభవం, నైపుణ్యం కలిగిన వ్యక్తులతో ఒక గిరిజన సలహా మండలి (ట్రైబల్ అడ్వైజరీబాడీ)ని తెలంగాణా ప్రభుత్వం ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. అలాగే తెలంగాణాలోని ఆదివాసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ఒక వార్షిక నివేదికను ఇది ఆ రాష్ట్ర గవర్నరుకు సమర్పిస్తుండేలా చూడాలి.

**డా॥ పల్లా త్రినాథరావు**

స్వేచ్ఛానువాదం – ఎల్. మల్లిక్

**దబ్బులేని వాడికి బోగముది తల్లివరుస**





# జాతీయ ఉపాధి హామీ పథకంపై సదస్సు

**పరిచయం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రధాన ఆదివాసీ జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మరియు తూర్పు గోదావరి జిల్లాల నుండి విచ్చేసిన వివిధ గ్రామస్థాయి సంఘాల (సి.బి.ఓ.ల) ప్రతినిధులు, ఆదివాసీ యువ కార్యకర్తలు మొత్తం 48 మంది 2015 సెప్టెంబర్ 9 మరియు 10, తేదిలలో మహాత్మాగాంధి ఉపాధి హామి పథకంపై శ్రీకాకుళం జిల్లా సీతంపేటలోని 'లయోలా ఆదివాసీ యానిమేషన్ సెంటర్'లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో లయ సంస్థకు చెందిన యువత మరియు మహిళా సాధికారిత విభాగం 'పరిచయ్' సహకారంతో రెండు రోజుల పాటు జరిగిన వర్కుషాపులో పాల్గొన్నారు. పథం/చట్టం ప్రయోజనాలు, దాని అమలు తీరు, లోపాలు మరియు దీని అమలుకు స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, సంఘాలు చేయవలసిన కృషి వంటి వివిధ అంశాలపై ఈ కార్యశాల (వర్క్‌షాప్) నిర్వహించబడింది. శ్రీ పి.ఎస్. అజయ్ కుమార్ దీనికి నిర్వాహకులు (రిసోర్స్ పర్సన్)గా వ్యవహరించారు.

**కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు :**

జాతీయ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చి నేటికి 10 సంవత్సరాలు గడిచిపోతున్నా, ఈనాటికీ ఇది ఆదివాసీ ప్రాంతాలలో సక్రమంగా అమలు జరగడం లేదు. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగంలో చిత్తశుద్ధి లోపించడంతో పాటు ప్రజల్లో పథకం పట్ల సరైన అవగాహన లేకపోవడం కూడా కారణమే. కాబట్టి ఆదివాసీ ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రామస్థాయి సంఘాల (సి.బి.ఓ.ల)కు దీనిపై తగు సమాచారాన్ని, అవగాహనను మరియు చైతన్యాన్ని కల్పించి, నిజమైన లబ్దిదారులందరికీ పథకం ప్రయోజనాలు అందేలా చూడడం ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశ్యం. ఇందుకొరకు కొన్ని లక్ష్యాలు నిర్దేశించబడ్డాయి అవి :

1. క్రొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసీల ప్రస్తుత పరిస్థితిపై ఒక సమగ్ర అవగాహనను పెంపొందించుకోవడం.

2. సభ్యులు తమ తమ గ్రామ పంచాయితీలు, మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అమలు తీరుతెన్నులను పరిశీలించడం.

3. ఈ ఉపాధి హామీ పథకం వల్ల గిరిజనులకు కలిగే లాభనష్టాలను అంచనా వేయడం.

4. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లో క్రొత్తగా వచ్చిన మార్పులను తెలుసుకోవడం.

5. ఎన్.ఆర్.ఇ.జి.ఎ.పై రాబోయే రెండు నెలలకు కార్యాచరణ ప్రణాళికను

**1. క్రొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసీల ప్రస్తుత పరిస్థితిపై ఒక సమగ్ర అవగాహనను పెంపొందించుకోవడం.**
**2. సభ్యులు తమ తమ గ్రామ పంచాయితీలు, మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అమలు తీరుతెన్నులను పరిశీలించడం.**
**3. ఈ ఉపాధి హామీ పథకం వల్ల గిరిజనులకు కలిగే లాభనష్టాలను అంచనా వేయడం.**
**4. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లో క్రొత్తగా వచ్చిన మార్పులను తెలుసుకోవడం.**

రూపొందించుకోవడం.

6. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కాంపెయిన్ / కార్యక్రమానికి సూచికలు (ఇండికేటర్స్) తయారుచేయడం.

7. "మన్నెంలో" పత్రికకు సమాచారాన్ని అందించడం.

**పథకానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం**

నిర్వాహకులు పథకానికి సంబంధించిన ప్రాథమిక సమాచారాన్నంతటినీ కార్యకర్తలకు వివరించడంతో పాటు, ప్రతీ ఒక్క కార్యకర్త ఈ పథకానికి సంబంధించిన కొన్ని కనీసాంశాలనైనా తెలుసుకొని, గ్రామాల్లోని ప్రజలకు తెలియజెప్పాలని కోరడమైంది. కార్యకర్తలకు వివరించబడిన పథకంలోని ముఖ్యాంశాలు :

★ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం గ్రామీణ కుటుంబాలకు 100 రోజులు పని హక్కును కల్పించింది. ప్రస్తుత కరువు పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, గ్రామీణాభివృద్ధి శాఖ ఈ ఆర్థిక సంవత్సరం (అనగా 2015 ఏప్రిల్ - 2016 మార్చి)లో 100 రోజుల పనిని 150 రోజులకు పెంచుతూ, తేది 31-8-2015న జి.ఓ. నెం. 85ను విడుదల చేసింది. దీని ప్రకారం 13 జిల్లాలలోని గ్రామీణ ప్రజలకు 150 రోజులు పని పొందే అవకాశం ఏర్పడింది. దీనికి కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది కాబట్టి బడ్జెట్టుకు కొరత ఉండదు.

★ ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో ప్రకటించిన కనీస వేతనం రోజుకు రూ. 189/-లు. ఒక ఆదివాసీ కుటుంబానికి 150 రోజుల పని, ప్రతీ పని దినానికి రూ. 189/-లు కూలి లభిస్తే, ఆ కుటుంబానికి సంవత్సరానికి రూ. 28,350/- ఆదాయం రావాలి. తట్ట, గడ్డపార, మంచినీళ్ళకు ఇచ్చే కమీషన్ దీనికి అదనం. కానీ ఆదివాసీలకు ఇవన్నీ లభించడం లేదు. వీరు ఒక ప్రక్క పంటలు, పనులు లేక వారపు వడ్డీలకు అప్పులు చేస్తుంటే, మరోప్రక్క వీరికి కేటాయించబడిన బడ్జెట్ ఖర్చుకాక మురిగిపోతుండడం ఎంతో విచిత్రం.

**ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో ప్రకటించిన కనీస వేతనం రోజుకు రూ. 189/-లు. ఒక ఆదివాసీ కుటుంబానికి 150 రోజుల పని, ప్రతీ పని దినానికి రూ. 189/-లు కూలి లభిస్తే, ఆ కుటుంబానికి సంవత్సరానికి రూ. 28,350/- ఆదాయం రావాలి. తట్ట, గడ్డపార, మంచినీళ్ళకు ఇచ్చే కమీషన్ దీనికి అదనం. కానీ ఆదివాసీలకు ఇవన్నీ లభించడం లేదు.**

★ తెలంగాణా వీడిపోయిన తరువాత 13 జిల్లాలకే పరిమితమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతం 5 జిల్లాలు, 42 మండలాలు, 697 గ్రామ పంచాయితీలకు తగ్గిపోయింది. ఈ మొత్తం గ్రామ పంచాయితీలలో 4 లక్షల 25 వేల జాబు కార్డులు నమోదుకాగా, 08-09-2015 నాటికి అందులో కేవలం 2 లక్షల 51 కార్డులకు మాత్రమే పని కల్పించబడింది. అంటే సగానికి పైగా కార్డులకు ఒక్క రోజు కూడా పని లభించలేదు. కల్పించిన సగటు పనిదినాలు కూడా 49 రోజులకు మించలేదు. అందుకు లభించిన సగటు వేతనం రూ. 137/-. నూటికి నూరు రోజులు పనిని పొందిన కుటుంబాలు కేవలం 23,502 మాత్రమే.



ఈ ఆర్థిక సంవత్సరం (2015 మార్చి) మొదలై, అప్పుడే 5నెలలు గడిచినది. 100 రోజులలో ఇంతవరకు 40 రోజులు మాత్రమే పని లభించింది. ఏప్రిల్ 2016 నాటికి 101 రోజులు పూర్తి చేసినవారే జి.ఓ. నెం. 85 ప్రకారం ఇచ్చిన 150 రోజులు పనిని పొందగలుగుతారు. అధికారికంగా ప్రకటించిన కనీస వేతనం రోజుకు రూ. 189/-లు కాగా, వాస్తవంగా వీరికి లభించిన సగటు వేతనం రూ. 137/- మాత్రమే. ఇదే పరిస్థితి ఇకముందు కూడా కొనసాగితే, ఆదివాసీలు ఎంతో నష్టపోవలసి వస్తుంది. దీన్ని క్రింది పట్టికలో మరింత వివరంగా చూడవచ్చు.



**కంచెడు పరమాన్నం మీ అన్న తినలేదు, మా అన్న తినలేదు (సున్నం)**

| ఆదివాసీలు ఉన్న మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు తీరు 2015-2016 సంవత్సరం (08-09-2015 నాటికి) | | | | | |
|---|---|---|---|---|---|
| జిల్లా మండలం | మొత్తం జాబు కార్డులు | పని పొందిన జాబుకార్డులు | సగటు పని దినాలు | సగటు వేతనం రూ॥లు | 100 రోజులు పూర్తి చేసుకొన్న కుటుంబాలు |
| **శ్రీకాకుళం** | | | | | |
| సీతంపేట | 15787 | 12089 | 61 | 127 | 2351 |
| వీరఘట్టం | 14468 | 8784 | 42 | 97 | 331 |
| భామిని | 11924 | 7153 | 54 | 104 | 752 |
| కొత్తూరు | 17871 | 10629 | 49 | 113 | 635 |
| **విజయనగరం** | | | | | |
| కురుపాం | 12414 | 8011 | 49 | 113 | 655 |
| పాచిపెంట | 16988 | 9856 | 49 | 102 | 852 |
| జి.ఎల్.పురం | 12438 | 9288 | 59 | 127 | 1339 |
| **విశాఖపట్నం** | | | | | |
| హుకుంపేట | 16937 | 13644 | 60 | 161 | 1838 |
| పెదబయలు | 14373 | 10580 | 62 | 156 | 1995 |
| జి. మాడుగుల | 15014 | 9224 | 29 | 169 | 37 |
| చింతపల్లి | 17083 | 11684 | 57 | 159 | 1623 |
| **తూ.గో.జిల్లా** | | | | | |
| అడ్డతీగల | 12000 | 5310 | 29 | 141 | 112 |
| గంగవరం | 9030 | 4677 | 34 | 107 | 124 |
| రాజవొమ్మంగి | 12841 | 7061 | 35 | 115 | 178 |
| వై. రామవరం | 9088 | 4337 | 38 | 149 | 139 |
| చింతూరు | 11100 | 3160 | 31 | 110 | 48 |

**ముఖ్య సమస్యల గుర్తింపు**

ఇంటర్‌నెట్‌లో ఒక వెబ్‌సైట్ ద్వారా ఈ పథకమునకు సంబంధించి ప్రభుత్వమే స్వయంగా ప్రజలకు అందిస్తున్న సమాచారం, సంబంధిత విషయాలన్నింటినీ తెలుసుకోగలగడం ఎలాగో నిర్వాహకుల సహకారంతో ఈ సి.బి.ఒ. సభ్యులు నేర్చుకోగలిగారు. తాము పనిచేస్తున్న నాలుగు జిల్లాలలోని 64 గ్రామ పంచాయితీలలో గల మొత్తం జాబ్‌కార్డులు, శ్రమ శక్తి సంఘాలు, గత మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాలలో పథకం క్రింద పనిచేసిన ఆదివాసీల సంఖ్య, వారి సగటు పని దినాలు, పొందిన సగటు వేతనం వంటి వివరాలను తెలుసుకొని, ఆ సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా తమ ప్రాంతాల పరిస్థితిని గ్రహించగలిగారు. ఉదాహరణకు గత ఆర్థిక సంవత్సరంలో (2013-14) గానీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2014-15) గానీ మొత్తం 100 రోజుల పని దినాలను పూర్తి చేసుకున్న ఆదివాసీ కుటుంబాలు

ఏ పంచాయితీలో చూసినా 50 శాతానికి మించిలేవు. వారు పొందిన సగటు వేతనం కూడా రూ. 100/-లకు మించి లేదు. అంటే జాబు కార్డులను కలిగివున్న కుటుంబాలన్నీ పనిలో పాల్గొనడం లేదు. చట్టం ప్రకారం ఒక కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన సభ్యులను ఎప్పటికప్పుడు సంబంధిత కార్డులో సభ్యులుగా చేర్చాలి. కొత్తగా పెళ్ళయిన వారికి క్రొత్త కార్డులు జారీ చేయాలి. కానీ ఆదివాసీ ప్రాంతాలలో ఇవేమీ జరుగడం లేదు.

**కార్యాచరణ ప్రణాళిక**

పథకం అమలులోని సమస్యలను గుర్తించిన కార్యకర్తలు ఈ పథకం నాలుగు జిల్లాలలోని ఆదివాసీలకు పూర్తిగా చేరువచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఒక కార్యాచరణ ప్రణాళికను సమిష్టిగా రూపొందించుకొన్నారు. ఇందులో భాగంగా 2015 సెప్టెంబర్ 12 నుండి 30వ తేది లోపల తాము పనిచేస్తున్న 64 గ్రామ పంచాయితీలలోని 570 ఆవాసాలలో ఒక ప్రచార (కాంపెయిన్) కార్యక్రమాన్ని చేపట్టాలని సభ్యులు తీర్మానించడమైంది. దీనిలో భాగంగా...

1. గ్రామస్థులందరికీ పథకంపై కనీస అవగాహన కల్పించడం.
2. కొత్తగా వచ్చిన జి.ఓ. నెం. 85 (ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక జాబు కార్డుకు 100 నుండి 150 రోజులకు పని దినాల పెంపు) గురించి ప్రచారం చేయడం.
3. రోజుకు రూ. 189/- కనీస వేతనం సాధించేందుకు అవసరమైన జాగ్రత్తలను ప్రజలు పాటించేలా చూడడం.
4. కుటుంబంలో క్రొత్తగా పెళ్ళైన జంటల చేత వారి పేర క్రొత్త కార్డుల కొరకు ధరఖాస్తులు పెట్టించడం.
5. 18 ఏళ్ళు నిండిన వారిని ఆ కుటుంబ ఉపాధి హామీ కార్డులో సభ్యులుగా చేర్పించుట.
6. ఆయా గ్రామ పంచాయితీలలో గల శ్రమశక్తి సంఘాలను గుర్తించి, వాటి నాయకుల ప్రాథమిక సమాచారాన్ని సేకరించి, వారికి ఈ పథకంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం.
7. వచ్చే నెల అక్టోబర్ 2,3 (2015) తేదిలలో ప్రతి ఒక్క సి.బి.ఒ. తాను పనిచేసే ప్రాంతాలలో గ్రామ సభలను నిర్వహించి, ఉపాధి హామీ పథకం గురించి ప్రజలకు తప్పక తెలియజెప్పాలని తీర్మానించుకోవడమైనది.

ఈ వర్క్ షాప్‌లో తూర్పు గోదావరి జిల్లా 'పరిచయ్' విభాగపు సమన్వయకర్తలు ఎ. పద్మావతి మరియు ఇ. గౌరీశంకర్, పాడేరు ప్రాంత సమన్వయకర్త ఎస్. శ్రీనివాసు, మౌంట్ ఫోర్ట్ స్కూల్ సామాజిక కార్యకర్త బ్రదర్ మాన్ సన్, లయోలా ఆదివాసీ యానిమేషన్ సెంటర్ ప్రతినిధి ఫాదర్ ఎన్. శౌరి కిషోర్ మరియు లయ సంస్థ డాక్యుమెంటేషన్ విభాగం నుండి ఎల్. మల్లిక్ పాల్గొన్నారు.



**టి. కాంతారావు**
కో-ఆర్డినేటర్, పరిచయ్

**పథకం అమలులోని సమస్యలను గుర్తించిన కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ పథకం నాలుగు జిల్లాలలోని ఆదివాసీలకు పూర్తిగా చేరువచేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను సమిష్టిగా రూపొందించుకొన్నారు. ఇందులో భాగంగా 2015 సెప్టెంబర్ 12 నుండి 30వ తేది లోపల 64 గ్రామ పంచాయితీలలో తాము పనిచేస్తున్న 570 ఆవాసాలలో ఒక ప్రచార (కాంపెయిన్) కార్యక్రమాన్ని చేపట్టాలని సభ్యులు తీర్మానించడమైంది.**

తెడ్డునాకి వ్రతము చెఱచినట్లు (చెడినట్లు)





## ఆదివాసీ ప్రాంతాల్లో పుట్టగొడుగుల సాగు

ఆర్ట్స్ సంస్థ వారు నాబార్డు వారి ఆర్థిక సహకారముతో సీతంపేట మండలములోని ఒక మారుమూల గ్రామం 'రూపాయి'లో పుట్టగొడుగుల సాగును ప్రారంభించడం వల్ల కొన్ని ఆదివాసీ కుటుంబాలు ఒక 15 రోజుల వ్యవధిలోనే తగినంత ఆదాయము పొందగలుగుతున్నాయి. ఈ పుట్టగొడుగుల పెంపకంపై ముఖ్యంగా ఆదివాసీ మహిళలు ఎంతో ఆసక్తి చూపడమే కాకుండా వాటిని సమర్ధవంతంగా ఉత్పత్తి చేసి స్థానిక మార్కెట్‌లలో బాగా అమ్మగలుగుతున్నారు. దీని ద్వారా 'రూపాయి' గ్రామ మహిళలు ఒక్కొక్కరు 5,000 నుండి 15,000 రూ.ల వరకు అదనపు ఆదాయమును సంపాదిస్తున్నారు.

**పుట్టగొడుగుల పెంపకంపై ముఖ్యంగా ఆదివాసీ మహిళలు ఎంతో ఆసక్తి చూపడమే కాకుండా వాటిని సమర్ధవంతంగా ఉత్పత్తి చేసి స్థానిక మార్కెట్‌లలో బాగా అమ్మగలుగుతున్నారు. దీని ద్వారా 'రూపాయి' గ్రామ మహిళలు ఒక్కొక్కరు 5,000 నుండి 15,000 రూ.ల వరకు అదనపు ఆదాయమును సంపాదిస్తున్నారు.**

### పెంపక విధానం

ఎండుగడ్డి 3 నుండి 4 సెంటిమీటర్లు పొడవులో ముక్కలుగా చేసి, వాటిని మంచినీటిలో 12 నుండి 14 గంటలు నానబెట్టాలి. ఆ తరువాత నీటిని తీసివేసి గడ్డి ముక్కలను మరిగేనీటిలో 20 నుండి 30 నిమిషాలు ముంచి తీసివేయాలి. తరువాత వీటిని నీడలో ఆరబెట్టాలి. తరువాత శుభ్రపరిచిన పళ్ళెం (ట్రే)లోకి వీటిని తీసుకొని విత్తనాన్ని (స్పాన్) బాగా కలిపి ఈ గడ్డిపైన చల్లాలి. వీటిని నాలుగైదు వరుసల్లో వేసి, దాని పైన ఒక తెల్లని ప్లాస్టిక్ కవర్‌ను కప్పాలి. దీన్ని ఒక గదిలో 35 నుండి 15 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. 12 నుండి 15 రోజుల వ్యవధిలో శిలీంద్రం గడ్డిముక్కలను అల్లుకుని తెల్లటి ముద్దలా అవుతుంది. ఈ దశలో తగుజాగ్రత్తలు (యాజమాన్య పద్ధతులు) చేపట్టినట్లయితే ప్రతి మహిళ ఒక్కొక బెడ్ నుండి 2 నుండి 10 కేజీల వరకూ పుట్టగొడుగులను పొందగలుగుతుంది. వీటిని ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 150 నుండి 250 రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.

### పుట్టగొడుగుల్లోని రకాలు

పుట్ట గొడుగులు సిలీంద్ర జాతికి చెందిన మొక్కలు, వీటిలో ముత్యపుచిప్ప పుట్ట గొడుగులు, వరిగడ్డి పుట్టగొడుగులు, తెల్లగుండి పుట్టగొడుగులు, పాలమీగడ పుట్టగొడుగులు వంటి వివిధ రకాలున్నాయి.

> ఆర్ట్స్ సంస్థ ద్వారా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఆదివాసీ రైతులకు నాబార్డు వారి సహకారముతో ఈ పుట్టగొడుగుల పెంపకముపై శిక్షణను ఇప్పించి, వారికి అదనపు ఆదాయము వచ్చేలా ప్రయత్నము చేస్తున్నాము. అదేవిధముగా ఈ పంటను సందర్శించి ఐ.టి.డి.ఏ. పి.ఓ. జె. వెంకటరావు, సీతంపేట వారు ఈ పంటను అన్ని ఎమ్.ఎమ్.ఎస్.ల్లో (మండల నర్సరీల్లో) సాగు చేయించి, ఆదివాసీలకు అదనపు ఆదాయము చేకూరేలా చూడాలని సూచించారు. ఈ పంటను సాగుచేయడము ద్వారా ఇక్కడ ఆదివాసీలకు అదనపు ఆదాయము చేకూరుతుంది.

**సాగుదార్ల అనుభవాలు**

**ఆరిక నల్లమ్మ**

'మాది రూపాయి గ్రామం మాకు ఆర్ట్ సంస్థవారు 13 రోజుల పాటు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఆ తరువాత ఈ పంట సాగుపై ఆసక్తి కలిగి, నేను మా గ్రామంలో పండిస్తున్నాను. దీని ద్వారా నేను 3 నెలల వ్యవధిలో 18వేల రూపాయలు ఆదాయము పొందగలిగాను, అందువల్ల నేను సంతోషంగా ఉన్నాను.'

**ఆరిక రాజారావు**

"మాది రూపాయి గ్రామం, నేను సంస్థలో శిక్షణ పొందిన తరువాత మా ఇంటి దగ్గరే ఈ సాగు చేపట్టాను. నాకు 25 వేల రూపాయలు ఆదాయము వచ్చింది. ఆ డబ్బుల్లోని 5 వేల రూపాయలతో మామిడి మొక్కలు నర్సరీని ఏర్పాటు చేసుకొని, ఆ మొక్కలను ప్రభుత్వమునకు సరఫరా చేస్తున్నాను".

**ఎన్. సన్యాశిరావు,** డైరక్టర్

ఆర్ట్స్ సంస్థ ద్వారా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఆదివాసీ రైతులకు నాబార్డు వారి సహకారముతో ఈ పుట్టగొడుగుల పెంపకముపై శిక్షణను ఇప్పించి, వారికి అదనపు ఆదాయము వచ్చేలా ప్రయత్నము చేస్తున్నాము. అదేవిధముగా ఈ పంటను సందర్శించి ఐ.టి.డి.ఏ. పి.ఓ. జె. వెంకటరావు, సీతంపేట వారు ఈ పంటను అన్ని ఎమ్.ఎమ్.ఎస్.ల్లో (మండల నర్సరీల్లో) సాగు చేయించి, ఆదివాసీలకు అదనపు ఆదాయము చేకూరేలా చూడాలని సూచించారు. ఈ పంటను సాగుచేయడము ద్వారా ఇక్కడ ఆదివాసీలకు అదనపు ఆదాయము చేకూరుతుంది.



**బెండి శంకరావు,**
ఆర్ట్స్ సంస్థ, శ్రీకాకుళం జిల్లా






**కాయలలోకెల్లా చిన్న కాయ (చెమటకాయ)**



గిరిజన రోగుల గోడు వినరండీ!

హాస్టళ్లల్లో అయోమయం-ఇంటికెళ్లినా భయం భయం

గిరిజన విద్యార్థులపై 'రా...

'ఆదివాసీ హక్కుల్ని కాలరాసే యత్నాలను ప్రతిఘటిస్తాం

గిరిజన వ్యతిరేక విధానాలకు నిరసనగా భా...

## వార్తలు - విశేషాలు

### ఆదివాసీల సమస్యల పరిష్కారానికి డిమాండు



ఆదివాసీల సమస్యలను తక్షణమే పరిష్కారించుటకు చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టరుకు సోమవారం జరుగుతున్న గ్రీవెన్స్‌లో ఏ.పి. ఆదివాసీ చైతన్య సేవాసంఘం వినతిపత్రం అందించింది. సీతంపేట, పాలకొండ, వీరఘట్టం, కొత్తూరు తదితర మండలాల్లో ఆదివాసీలకు దశబ్దాల తరబడి కంటి మీద కునుకులేకుండా భయాందోళనలకు గురిచేస్తూ, వారి అటవీ ఫలసాయాలు, పంటలు, ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణమవుతున్న అడవి ఏనుగుల గుంపు బాధను శాశ్వతంగా పరిష్కరించాలని, సాంఘిక, గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో దళిత, ఆదివాసీ విద్యార్థులకు వైద్య సౌకర్యం కల్పించుటకు ప్రత్యేకంగా ఏ.ఎన్.ఎమ్‌లను నియమించాలని, ఆదివాసీ ప్రాంతంలోగల ఆదివాసీ గ్రామాల ప్రజలకు వైద్యసౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా గ్రామ పంచాయితీ స్థాయిలో వైద్యశిబిరాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేయాలని, పాలకొండ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసిబ్బంది నియమించాలని కోరడమైంది. ఆదివాసీ ప్రాంతాలలో గల ఆదివాసీ గ్రామాల ప్రజలను మలేరియా జ్వరాల నుండి కాపాడడానికి దోమతెరలు పంపిణీ చేయాలని, దోనుబాయి, పొల్ల, మర్రిపాడు తదితర వారపు సంతల్లో గిరిజన దర్బార్ ఏర్పాటుచేసి, ఆదివాసీల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకోవాలని, నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలుగా గుర్తించుటకు చర్యలు తీసుకావలని, ఆదివాసీల ఆచార, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు అంతరించి పోకుండా ఉండటానికి సీతంపేట ఐ.టి.డి.ఏలో "ఆదివాసీ మ్యూజియం"ను ఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని కలెక్టరు లక్ష్మీనరసింహం హామీ యిచ్చారు.

**ఆరిక సూర్యనారాయణ**

ఉత్తరాంధ్ర అధ్యక్షులు, సెల్ 94402 01631

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం క్రింద 100 నుండి 150కి పనిదినాల పెంపు

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొనివున్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) క్రింద పని దినాలను 100 నుండి 150 రోజులకు పెంచాలని కోరుతూ, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, కమీషనర్ 29.7.2015 తేదీన ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కమీషనర్ సిఫార్సును అంగీకరించింది. 2015-16 సంవత్సరానికిగానూ ఉపాధి హామీ కార్డును కలిగివున్న ప్రతీ ఒక్క కుటుంబానికి ప్రస్తుతం కల్పిస్తున్న 100 రోజులకు అదనంగా మరో 50 రోజులను జోడించి, మొత్తం 150 రోజులు వేతనంతో కూడిన పనిదినాలను కల్పించాలని ప్రభుత్వ ఉత్తర్వు జి.ఒ.ఎం.ఎస్. నెం. 85, తేది. 31.08.2015 ద్వారా సంబందిత శాఖను ప్రభుత్వం ఆదేశించింది. కాబట్టి ఎన్.ఆర్.ఇ.జి.ఎ. కార్డును కలిగిన ప్రతి ఒక్క కుటుంబం దీన్ని గ్రహించి, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలదని ఆశిస్తున్నాం.

**- పరిచయ్**

సెక్రటరీ మీనక సింహాచలం, ఏ.పి. ఆదివాసీ చైతన్య సేవాసంఘం ఉపాధ్యక్షులు హిమరిక సీతయ్య, గుమ్మలక్ష్మీపురం జడ్.పి.టీ.సి.ఎ. భాస్కరరావు, ఆర్. దుర్గారావు, నాగేశ్వరరావు జిల్లా ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షులు పత్తిక లక్షయ్య, రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎం.పీ.టీ.సీ.ల తోపాటు వివిధ ఆదివాసీ తెగల ప్రజలు దీనిలో పాల్గొన్నారు.

**– ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ చైతన్య సేవా సంఘం**
గుమ్మలక్ష్మీపురం, సెల్ 94926 20221

విజయనగరం జిల్లా పాచిపెంట గ్రామంలో కూడా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఏ.పి. ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కన్వీనరు పి. తమ్మయ్య కార్యక్రమం నిర్వహించగా 176 మంది ఆదివాసీ కార్యకర్తలు, గ్రామస్థాయి సంఘాలు, గ్రామస్థులు దీనిలో పాల్గొన్నారు.



**శ్రీకాకుళం జిల్లా :** అలాగే శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం, పెద్దూరు గ్రామంలో 109 మంది ఆదివాసీ స్త్రీ, పురుషులతో ఆదివాసీ దినోత్సవం నిమ్మక నాగేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఏ.పి. ఆదివాసీ సంఘాల సమాఖ్యలో పనిచేస్తున్న వివిధ సి.వి.ఓ.లు ఆయా గ్రామాల స్థాయిలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

**విశాఖ జిల్లా :** అంతర్జాతీయ ఆదివాసీదినోత్సవం పురస్కరించుకొని పాడేరులో జరిగిన ఒక కార్యక్రమానికి లయ సంస్థలో పనిచేసే వివిధ విభాగాల నుండి సుమారు 80 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో చాలా ఆనందంగా కార్యకర్తలు ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సంస్థలో దాదాపు 15, 20 సంవత్సరాలు నుండి వివిధ విభాగాలలో పనిచేస్తూ, ఆదివాసీ ప్రజలకు తమ సేవలను అందించిన కార్యకర్తలను సన్మానించడం జరిగింది.

వక్తలు ఆదివాసీ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడడం జరిగింది. ఆట, పాటలలో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో లయ సంస్థ కో–ఆర్డినేటర్ రవీంద్ర, ఫీల్డ్ కో–ఆర్డినేటర్ శ్రీను, రాజు, శేషు, సత్యనారాయణ ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



**తూర్పు గోదావరి జిల్లా :** ది 9.8.2015 తేదిన వై. రామవరం ఎగువ మండలం, బొడ్డ గండి పంచాయితీకి చెందిన మంగంపాడు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమాన్ని మంగంపాడు గ్రామస్తులు మరియు లయ సంస్థ కలిపి నిర్వహించారు. కార్యక్రమంలో మంగంపాడు పరిసర ప్రాంత గ్రామాల నుండి 60 మంది ఆదివాసీలు, జెన్‌కో బోర్డు డాక్టర్ శివకుమార్, గిరిజన చైతన్య సంఘం సభ్యులు శరంకోట అబ్బాయిరెడ్డి, బొడ్డగండి గ్రామపంచాయితీ సర్పంచ్ మరిగెల నరసమ్మ, ఎం.పి.టి.సి. సభ్యురాలు కంచం పద్మ, వనజా కార్యకర్త నందా చంద్రావతి, కిలో సాము (జెండా కూఫి గ్రామం), తోయ సన్యాసిరావు (బచ్చులూరు గ్రామం), ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా జెండా వందనం జరిగింది. జెండావందనం సర్పంచ్ నర్సమ్మ చేసినారు. ఆదివాసి నాయకులు ప్రకృతికి అనగా అడవితల్లికి, భూమికి కొబ్బరికాయలు కొట్టి పూజ చేసారు. ఆదివాసీ ఐక్యతా నినాదాలను సభ్యులు పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసీలు ఐక్యత అభివృద్ధిలో ఆదతీవాసీల భాగస్వామ్యం ఆదివాసీల కున్న చట్టాలు, సమస్యలు, ముఖ్యంగా మలేరియా జ్వరాలు గురించి సభ్యులు చర్చించారు. అలాగే ఆదివాసీ సాంప్రదాయాలు, ఆచారాలు, పండగలను గుర్తు చేసుకున్నారు.

**పరిచయ్ విభాగం, లయ**

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**విజయనగరం జిల్లా :**

విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో ఏ.పి. ఆదివాసీ చైతన్య సేవాసంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనదని ఆ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆరిక. సూర్యనారాయణ, ఆరిక విప్లవకుమార్, ఉపాధ్యక్షులు హిమరిక సీతయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమంలో ముందుగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఆదివాసీ నాయకులు నివాళులర్పించారు. తదుపరి గుమ్మలక్ష్మీపురం గ్రామంలో డప్పు, తుడుం, కిన్నెర, పినరగర్ర, గొడ్డలి, టంగీ తదితర ఆదివాసీ వాయిద్యాలతో ధింసా నృత్యం చేస్తూ, వివిధ నినాదాలతో ఆదివాసీలు బ్రహ్మాండమైన ర్యాలీ చేసారు. తదుపరి ప్రపంచ ఆదివాసీ దినోత్సవంపై ఒక సమావేశం యూత్ ట్రైనింగ్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆరిక విప్లవకుమార్ ఆదివాసీలనుద్దేశించి మాట్లాడుతూ, ఈ రోజు ప్రపంచ ఆదివాసీలకు ఒక పండగ దినమని, మన ఆదివాసీలకున్నటువంటి ఆచారాలు సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, భాష తదితరాలు కనుమరుగు కాకుండా కాపాడుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు జరుపుకొని, ముందు తరాల వారికి వీటి గురించి తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈరోజు ఆదివాసీలు ఎంతోమంది స్వేచ్ఛగా సుఖంగా జీవించడానికి, 1/70 చట్టం, జి.ఒ. నెం. 3, ఐ.టి.డి.ఏ.లు, జీ.సీ.సీ.లు తదితర అభివృద్ధి పథకాలన్నీ రావడానికి ఆనాటి శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమనాయకులైన వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, ఆరిక గుంపస్వామి తదితర అమరుల త్యాగమే కారణమని అన్నారు.



అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శోభా స్వాతీరాణి గారు ప్రపంచ ఆదివాసీదినోత్సవం సందర్భంగా ఆదివాసీలందరికీ శుభాకాంక్షలు తెలుయజేసారు. ఇప్పటికీ ఆదివాసీలలో అక్షరాస్యత తక్కువగా ఉందని, అందువలన విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, విద్యావంతులు కావడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని, చదువులేని కారణంగా ఆదివాసీలు అనేక మోసాలకు గురవుతున్నారని, చదువుకుంటే అన్ని రకాల విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకొని, మరింత అభివృద్ధి చెంది ఆదివాసీలు అన్ని రంగాలలో ముందుండాలని, ఆదివాసీల సమస్యల పరిష్కారంనకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వి.టి.జనార్ధన్ తాట్రాజ్ మాట్లాడుతూ, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఈ ఏజన్సీ ప్రాంతంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఆదివాసీలంతా ఐక్యతతో తమ హక్కులను కాపాడుకోవాలని, ఆదివాసీ దినోత్సవాలు ప్రతీగ్రామంలో పండగలా జరిపేందుకు ప్రతిఒక్క ఆదివాసీ కృషి చేయాలని అన్నారు. ఎవరో వస్తారు. ఏదో చేస్తారు అనే దానికంటే మనమే ఇలాంటి ఉత్సవాలు ద్వారా స్ఫూర్తిని పొంది, మన సంస్కృతిని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు.

ఏ.పి. ఆదివాసీ చైతన్యసేవాసంఘం ఉత్తరాంధ్ర అధ్యక్షులు, ఆరిక సూర్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి నేటికి 68 సం॥లు దాటుతున్నప్పటికీ ఆదివాసీల జీవన విధానంలో ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆగష్టు 9న జరపాలని గతంలో 1994 సం॥ ఐక్యరాజ్యసమితి ప్రస్తావించడంతో పాటు ఆదిమ తెగల ప్రపంచ మండలిని ఏర్పాటు చేసిందని, దానికి ఆదివాసీ తెగల ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, మన జీవనశైలి, సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, భాష, కట్టుబాట్లు, విద్య, వైద్యం, ఆదివాసీల హక్కులపై అధ్యయనం చేసిందని, అధ్యయన కమిటి 46 అంశాలతో కూడిన నివేదికను ఐక్యరాజ్యసమితికి నివేదించగా, ఆ నివేదిక ఆధారంగా 2007 సం॥లో సెప్టెంబరు 13న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి క్లియరెన్స్ యిచ్చిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 600 ఆదివాసీ తెగలు, 40 కోట్లమంది ఆదివాసీలు ఉన్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఆదివాసీల హక్కులైన – 1/70 చట్టం, జీ.ఓ. నెం. 3 ని పకడ్బందీగా అమలు చేయాలని, నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీ గ్రామాలకు రహదారులు, సాగు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యం కల్పించాలని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఆదివాసీ వికాస పరిషత్ రాష్ట్ర

(మిగతా లోపలి పేజిలో...)